




RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



GK MEDIA Voice of People

CHANNEL NO. 433

SSLC CABLE NETWORK

• SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది •



ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 131 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం - 01 - జులై - 2026 | వెల రూ. 5 /-




# అన్నదాతకు పెట్టుబడి సాయం

- తొలి విడతగా 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,482 కోట్ల పెట్టుబడి సాయం జమ
- గడిచిన 30 నెలల్లో వ్యవసాయ రంగానికి రికార్డు స్థాయిలో రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం
- గత ప్రభుత్వ అప్పుల భారాలను అధిగమిస్తూ, అన్ని రంగాలను సంక్షేమ పథకాలతో ప్రగతి పథంలో నడిపిస్తున్నాం.
- మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట మార్పిడిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రైతాంగానికి పండుగ రోజు. చెప్పిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేసింది. హైదరాబాద్ శిల్పకళా వేదికగా జరిగిన రైతు భరోసా సదస్సులో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కంప్యూటర్ మీట నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. వచ్చే 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లను విడుదల చేయాలన్న సంకల్పంతో తొలి విడతగా 41.37 లక్షల రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడానికి వీలుగా రూ. 2,482.02 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1600 రైతు వేదికల ద్వారా రైతాంగం ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నిధులను విడుదల చేశారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు...

▸▸2

## రేపు తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

- రేపు మధ్యాహ్నం 3 గంటలకు రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
- అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ
- ఉన్నతాధికారులంతా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశం



2

## ఇక డాలర్‌తో పనిలేదు... భారత్-జపాన్ కీలక ఒప్పందం!

- డాలర్‌ను పక్కనపెట్టి యెన్-రూపాయి ప్రత్యక్ష లావాదేవీలకు భారత్-జపాన్ సన్నాహాలు
- ప్రధాని మోదీతో జపాన్ ప్రధాని సనాయె తకైచి భేటీలో కీలక చర్చ
- తగ్గనున్న ఫారెక్స్, లావాదేవీల ఖర్చులు.. వేగవంతం కానున్న వాణిజ్యం



2

## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు.. కేంద్రం హై అలర్ట్..!



▸▸2

## తెలంగాణలో సర్వర్లు డౌన్! నిలిచిపోయిన భూముల రిజిస్ట్రేషన్లు

- రెండు రోజులుగా పనిచేయని సర్వర్లు!
- స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు
- కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు
- 3 నెలల్లో ఇది నాలుగోసారి
- సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు




▸▸2

## వరంగల్‌లో 'బంగారు' భూమి.. పసిడి కోసం పొలానికి క్యూ కడుతున్న జనం!

- వరంగల్ జిల్లాలో ఓ పొలంలో బయటపడ్డ పురాతన బంగారు ఆభరణాలు
- పత్తి చేనులో కలుపు తీస్తుండగా మహిళా కూలీలకు లభ్యం
- గతంలోనూ నిధులు దొరకడంతో భూమికి భారీగా పెరిగిన డిమాండ్
- బంగారం కోసం పొలంలో రాత్రిపూట జనాల గాలింపు
- నిధి తమదేనంటూ పాత యజమాని కుమారుడి ఫిర్యాదుతో కొత్త వివాదం



▸▸2

## మంత్రి శ్రీధర్ బాబు దంపతుల మార్ఫింగ్ వీడియో

- పోలీసులకు ఫిర్యాదు



- శ్రీధర్ బాబు, ఆయన భార్య శైలజా రామయ్యర్ ఫేక్ వీడియోను పోస్ట్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయవాది శశిభూషణ్
- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన భార్య, సీనియర్ ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్ దంపతులను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక మార్ఫింగ్ వీడియో కలకలం రేపుతోంది. వారిద్దరిపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (డీప్ ఫేక్)తో క్రియేట్ చేసిన అభ్యంతరకర మార్ఫింగ్ వీడియో ఫేస్‌బుక్‌లో ప్రత్యక్షమవ్వడం..

▸▸2

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో అదో చీకటి రోజు

- హరీశ్ రావు

- సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్
- 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవ దహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం....



2

### తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో

# అదో చీకటి రోజు

### - హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి..
సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన సామూహిక హత్య అని, 818 HPకి అనుమతి తీసుకుని 1777 HP నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ NOC, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

### మంత్రి శ్రీధర్ బాబు దంపతుల

# మార్ఫింగ్ వీడియో

### - పోలీసులకు ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి..
దుమారం రేపుతోంది. శ్రీధర్ బాబు దంపతుల వ్యక్తిగత, వృత్తిపరమైన ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలనే పక్కా స్కెచ్‌తో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఫేస్‌బుక్‌లో ఈ అభ్యంతరకర మార్ఫింగ్ వీడియోలను పోస్టు చేశారు. ఈ వీడియోలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు న్యాయవాది శశిభూషణ్ ఫిర్యాదు చేశారు. సమాజంలో ఎంతో ఉన్నతమైన హోదాల్లో ఉన్న ఒక మంత్రి, ఒక ఐఏఎస్ అధికారిణి ప్రతిష్ఠను బజారున పడేసేలా ఈ ఫేక్ వీడియోలు ఉన్నాయంటూ తన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తులను గుర్తించి ఐటీ యాక్ట్ కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇక డాలర్‌తో పనిలేదు...

## భారత్-జపాన్ కీలక ఒప్పందం!

మొదటిపేజీ తరువాయి..
భారత్, జపాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత సులభతరం చేసే దిశగా మరో కీలక అడుగు పడనుంది. ఇరు దేశాల మధ్య లావాదేవీలకు అమెరికా డాలర్‌పై ఆధారపడకుండా, నేరుగా రూపాయి–యెన్‌లలోనే చెల్లింపులు జరిపేందుకు వీలుగా ఒక కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నాయి. జులై 1 నుంచి 3 వరకు జపాన్ ప్రధాని సనా తకాయిచి భారత పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో జరిపే భేటీలో ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం, జపాన్‌కు చెందిన ప్రవాసేతరులు భారత బ్యాంకుల్లో ఖాతాలు తెరిచేందుకు అనుమతిస్తారు. దీనివల్ల ఇరు దేశాల ఆర్థిక సంస్థల మధ్య నేరుగా చెల్లింపులు జరపడం సాధ్యమవుతుంది. 2026 ఆర్థిక సంవత్సరంలోగా భారత రిజర్వ్ బ్యాంక్, జపాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ మధ్య ఈ మేరకు ఒక అవగాహన ఒప్పందం కుదరనుంది. ఇరు దేశాల ప్రధానుల సంయుక్త ప్రకటనలో కరెన్సీ సహకారం అంశాన్ని చేర్చడం ఇదే మొదటిసారి కానుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే విదేశీ మారకం, రెమిటెన్స్ ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయి.

## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు..

## కేంద్రం హై అలర్ట్!

మొదటిపేజీ తరువాయి..
జులై 3న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. యాత్రను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు ప్రయత్నించే అవకాశం ఉందని భారత నిఘా సంస్థలు అప్రమత్తం చేసినట్లు సమాచారం. దీంతో యాత్ర మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలూచిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రాంతాల్లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ భారత్‌లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమర్‌నాథ్ యాత్రను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. నిఘా సంస్థలు గుర్తించిన సమాచారం ప్రకారం.. జమ్మూకశ్మీర్‌లో అడవుల్లో దాక్కున్న కొంతమంది ఉగ్రవాదులతో పాక్ మూకలు సంప్రదింపులు జరిపే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున దాడులు జరిపేలా వారిని ప్రేరేపించే యత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో యాత్ర మార్గంలో భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించారు. ఉగ్రవాద వ్యతిరేక నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. అత్యాధునిక కృత్రిమ మేధ ఆధారిత కెమెరాలు, డిజిటల్ స్కానింగ్ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశారు. యాత్రికుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# అన్నదాతకు పెట్టుబడి సాయం






మొదటిపేజీ తరువాయి..
ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "రాష్ట్రానికి సంబంధించి గడిచిన 30 నెలలుగా సమాజంలో గౌరవం పెంచుకుంటూ విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించుకుంటూ వెళుతున్నాం" అని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ప్రజా ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆ రంగానికి చేసిన ఖర్చు గణాంకాలను ముఖ్యమంత్రి రైతులకు వివరించారు. "గడిచిన 30 నెలల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 1.75 లక్షల కోట్లను ఖర్చు చేశాం. వచ్చిన మొదటి ఏడాదిలోగా 25.35 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రూ. 20,677 కోట్ల రుణాలను మాఫీ చేశాం. గత ప్రభుత్వంలో బకాయి పడిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా నిధులను చెల్లించాం. రూ. 10 వేలు ఉన్న రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచాం. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 27 వేల కోట్ల పైచిలుకు రైతు భరోసా నిధులు జమ చేశాం. తాజాగా ఇప్పుడు జమ చేయబోయే నిధులతో కలిపి రైతు భరోసా కింద 36 వేల కోట్లు చెల్లించాం. పండించిన పంటలకు బోనస్‌గా రూ. 4 వేల కోట్లు, వ్యవసాయ పనిముట్ల కోసం రూ. 2 వేల కోట్లు, బీమా కోసం రూ. 3.5 వేల కోట్లు చెల్లించాం. గడిచిన రెండున్నరేళ్లలో వడ్ల కొనుగోలు కోసం రూ. 80 వేల కోట్లకుపైగా చెల్లించాం. రైతులు తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతికేలా వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. గత ప్రభుత్వంలో పదేళ్లలో రూ. 1.6 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ప్రజా ప్రభుత్వం 30 నెలల కాలంలో రూ. 1.75 లక్షల కోట్లు వ్యవసాయంపై ఖర్చు చేసింది. వ్యవసాయ రంగానికి సగటున నెలకి రూ. 6 వేల కోట్లు ఖర్చు పెట్టాం. గతంలో రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు" అని విడమరిచి చెప్పారు. "30 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం చేసిన పనులపై శాసనసభ వేదికగా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన 30 నెలల్లో ఎదురవుతున్న ఎన్నో సమస్యలను అధిగమిస్తూ పరిష్కారాలను చూపిస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను 6 దశాబ్దాలు పాలించిన ముఖ్యమంత్రులు చేసిన అప్పు రూ. 69 వేల కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 69 వేల కోట్ల అప్పు ఉంటే, 2014 నుంచి ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి అయిన అప్పు రూ. 8.11 లక్షల కోట్లు. ధనిక రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే మళ్లీ లేవడానికి వీలులేకుండా అప్పుల ఊబిలో ముంచారు. అందుకే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థిక పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రం విడుదల చేసి వివరాలను ప్రజల ముందు పెట్టాం. ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో జీతాలు చెల్లించే పరిస్థితి. మొదటి తారీఖున జీతం ఇవ్వకపోతే ఉద్యోగులకు యజమానిపై భరోసా ఉండదు. కష్టమైనా సరే మొదటి తారీఖున ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం. తెలంగాణ 2.88 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి దేశంలనే నంబర్ 1గా నిలిచింది. కాళేశ్వరం నుంచి చుక్కనీరు వాడకుండా ఈ ఉత్పత్తి సాధించారు" అని ముఖ్యమంత్రి తెలిపారు. "జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాల్సి వస్తుందని పదవీ విరమణ వయసు పెంచారు. తద్వారా ఇప్పుడు పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సంబంధించి మరో వెయ్యి కోట్లు భారం పడింది. సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ అన్నింటిలోనూ అప్పులు చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆర్టీసీ లాభాల బాట పట్టించాం. 11 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా వెయ్యి బస్సులను మహిళా సంఘాలకు అప్పగించి యజమానులను చేశాం. జిల్లాల్లో మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తున్నాం. అనేక మంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నదే ఉద్యోగాల కోసం. ప్రజాప్రభుత్వం 70 వేల ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసింది" అని చెప్పారు. "కొన్ని విషయాలు మాట్లాడొద్దని కొంతమంది సలహా ఇచ్చారు. కానీ ఉన్నది ఉన్నట్టు చెబుతా. ఏం ఉన్నదో అదే చెప్తా. చేసేదే చెప్తా. చెప్పిందే చేస్తా. కుండబద్దలు కొట్టినట్టు చెబుతా. మాట మాట్లాడితే దానిపై నిలబడుతా. అబద్ధాల పునాదులపై ఈ ప్రభుత్వాన్ని నడపలేం" ముఖ్యమంత్రి నిర్మొహమాటంగా చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులను అప్రమత్తం చేశారు. "కాలాలు మారుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా ఈసారి వర్షాలు పడవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. అందుకే పంట మార్పిడి చేయాలని చెబుతున్నాం. రైతుల కష్టాలేంటో తెలిసిన వాళ్లం. అందుకే అప్రమత్తంగా ఉండాలని చెప్పాం. కొందరు దాన్ని కూడా తప్పుబడుతున్నారు" అని అన్నారు. "కుదుట పడేందుకు కొంత సమయం పడుతుంది. 30 నెలలు కష్టపడి పరిస్థితులను ఒక కొలిక్కి తెచ్చాం. ఈ ప్రభుత్వం ప్రజలది. మహిళలది. నిరుద్యోగ యువకులది. రైతులది. దీనికి కంచె వేసి కాపాడుకునే బాధ్యత రైతులది" అని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# రేపు తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ అత్యవసరంగా భేటీ కానుంది. జులై 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగబోతోంది. సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ హాల్‌లో జరిగే ఈ 34వ మంత్రిమండలి భేటీకి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈరోజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో సచివాలయంలో పరిపాలనా పరమైన హడావుడి మొదలైంది. ప్రభుత్వంలోని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు తమ తమ శాఖలకు సంబంధించిన అజెండా అంశాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఈ ప్రతిపాదనలను తెలుగు అనువాదంతో సహా రేపు మధ్యాహ్నం ఒంటి గంటకల్లా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు పంపాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఏ శాఖలోనైనా ఎలాంటి అజెండా అంశాలు లేకపోతే.. 'నిల్' (NIL) రిపోర్టునైనా సరే నిర్ణీత సమయానికి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు, సమావేశం జరిగే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా గట్టి చర్యలు చేపట్టింది. కేబినెట్ భేటీ ముగిసే వరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, కార్యదర్శులందరూ కచ్చితంగా తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రొటోకాల్ డైరెక్టర్, హార్టికల్చర్ డైరెక్టర్, ట్రాన్స్‌లేషన్స్ డైరెక్టర్, TGTS యూనిట్ మేనేజర్లు సమావేశానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు.

## తెలంగాణలో సర్వర్లు డౌన్! నిలిచిపోయిన భూముల రిజిస్ట్రేషన్లు

మొదటిపేజీ తరువాయి..
తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గత రెండు రోజులుగా పనిచేయడం లేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ–కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

## వరంగల్‌లో 'బంగారు' భూమి.. పసిడి కోసం పొలానికి క్యూ కడుతున్న జనం!

మొదటిపేజీ తరువాయి..
సాధారణంగా పంటలు పండే భూమికి గిరాకీ ఉంటుంది. కానీ, వరంగల్ జిల్లాలో ఓ ఆరెకరాల భూమికి మాత్రం పంటలతో సంబంధం లేకుండా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఆ భూమిని కౌలుకు తీసుకుంటే రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావచ్చనే ప్రచారంతో స్థానిక రైతులు దాని కోసం పోటీ పడుతున్నారు. ఇటీవల పొలంలో పురాతన బంగారు ఆభరణాలు బయటపడటంతో ఈ భూమి మరోసారి వార్తల్లో నిలిచింది. దీంతో నిధుల కోసం జనం ఎగబడటం, హక్కుల కోసం పాత, కొత్త యజమానుల మధ్య వివాదం మొదలవ్వడంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చెన్నారావుపేట మండలం కోపాకులపాడు గ్రామంలోని ఈ ఆరెకరాల భూమిని పదేళ్ల క్రితం చెన్నారావుపేటకు చెందిన ఓ వ్యక్తి కొనుగోలు చేశారు. ప్రస్తుతం ఈర్యతండాకు చెందిన రైతు ఒకరు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నారు. జూన్ 24న వర్షాలు పడటంతో చేనులో కలుపు తీసేందుకు మహిళా కూలీలు పనికి వెళ్లారు. పని చేస్తుండగా, వారికి మట్టిలో నుంచి కొన్ని పురాతన బంగారు ఆభరణాలు లభించాయి. మొదట ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాలని ప్రయత్నించినా, ఊరంతా తెలియడంతో భూమి యజమాని దృష్టికి వెళ్లింది. ఆయన కూలీలను విచారించగా, వారు దొరికిన బంగారాన్ని అప్పగించారు. వెంటనే యజమాని ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం రామడుగు గ్రామంలో రూరల్ ఎమ్ ఎల్ ఏ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాను సారం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరిగింది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఆరోగ్య సమస్యలు, ఇతర అత్యవసర కారణాల వల్ల ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా పంపిణీ చేశారు ఆవుల సాయిలత ₹14,000/-దర్శనం లక్ష్మి ₹11,000/-నాంపల్లి బాలయ్య ₹9,000/-ఆపద సమయంలో పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో అభినందనీయమని, లబ్ధిదారులు ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు పెల్లి రాజేశ్వర్, గంగాధర్



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పలికొండ నవీన్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందేళ్ళ శ్రీనివాస్, బండారి నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మురిసిన అన్నదాత.. వరి నాట్లకు సిద్ధమవుతున్న పొలాలు!

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో అన్ని గ్రామాల తొలకరి వానలు పలకరించడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఎండకాలం ముగిసి, నైరుతి రుతుపవనాల రాకతో కురిసిన మొదటి వర్షాలకు సాగు భూములు ప్రాణం పోసుకున్నాయి. వర్షపు నీటితో నిండిన పొలాలను దుక్కి దున్ని, వరి నాట్లకు సిద్ధం చేసే పనుల్లో రైతన్నలు బిజీబిజీగా మారిపోయారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న ముసురు వానలతో చెరువులు, కుంటల్లోకి నీరు కొంచెం కొంచెం చేరుతోంది. image.png లో కనిపిస్తున్నట్లుగా.. ఎటు చూసినా దున్నిన నేల వరి మొలకల నాట్లు తో పల్లెలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. నీరు రావ డంతో రైతులు నాట్లు వేయడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరికొన్ని చోట్ల ఇప్పటికే పోసిన వరి నారుమళ్లు ఏపుగా ఎదుగుతుండటంతో, ప్రధాన పొలాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడటంతో సాగు పనులు



వేగవంతం అయ్యాయని, ఇదే ఉత్సాహంతో పంట కాలం ముగిసే వరకు ప్రకృతి సహకరించాలని రైతులు కోరుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం కూడా సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదేమైనా, తొలి వాన తెచ్చిన జోష్‌తో 'జై కిసాన్' అంటూ రైతన్నల వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి

# నిరుద్యోగులకు అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
తలకొండపల్లి పట్టణ కేంద్రంలో విజయవంతంగా ముగిసిన 70 రోజుల ఉచిత పోలీస్ ఎస్ ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతులు.తలకొండపల్లి పట్టణ కేంద్రంలో గత 70 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ ఎస్ ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు, శిక్షణతో పాటు క్రమశిక్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొంటూ,ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు,ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు,పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక దృఢత్వం,సమయపాలన, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు,అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా,ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు సూచించారు,గత 70 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు,అలాగే భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా AI, IT, భాషా నైపుణ్యాలు,ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి,కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. "ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని,యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు,శిక్షణ





పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ..ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనకు ఎంతో ఉపయోగపడిందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరాతూ,ఖర్చు తో కూడా ఈ శిక్షణ తరగతులను మారుమూల గ్రామీణ యువతకు అందరికి అందుబాటులోకి తెచ్చి ఉద్యోగాల సాధనలో మన నియోజకవర్గ యువతకు దిక్సూచిగా మారిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు విశ్వనాథ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్, లతో పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ వైద్యాధికారి డా. అరవింద్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిరికొండ మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛందంగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అరవింద్ గారు ఒక ప్రకటనలో సూచించారు.మురికి నీరు మరియు నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది వ్యాధులను వ్యాప్తి చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల చుట్టుపక్కల ఎక్కడా మురికి నీరు నిల్వ లేకుండా నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రతి శుక్రవారం ఇళ్లలో "డ్రై డే" పాటించాలి. ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కప్పులలో నీరు నిల్వ ఉండకుండా వెంటనే పారబోయాలి.వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, విరేచనాలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి తాగు నీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చి వడపోసుకుని తాగాలి. నిద్రించే సమయంలో దోమతెరలను ఉపయోగించాలి. కిటికీలకు దోమలు రాకుండా జాలీలను ఏర్పాటు చేసుకోవాలి.ఆహార జాగ్రత్తలు: ఈ కాలంలో బయటి ఆహారం, నిల్వ ఉంచిన పదార్థాలను తినకూడదు. ఎల్లప్పుడూ వేడి వేడిగా ఉండే తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. సొంత వైద్యం వద్దు: తీవ్రమైన జ్వరం, ఒంటి నొప్పులు లేదా తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచితంగా వైద్య పరీక్షలు



మరియు మందులు పొందాలి. ఆర్.ఎమ్.పిల వద్ద గానీ, సొంతంగా మెడికల్ షాపుల నుండీ మందులు తెచ్చుకుని వాడటం చేయరాదు. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తహసిల్దార్ సన్మానించిన సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటి



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ఇటీవల నూతనంగా ఎన్నికైన సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మంగళవారం తహసిల్దార్ రవీందర్రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విడిసి సభ్యులు తాహాసిల్దార్ రవీందర్ తో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం వారాంతపు సంత కోసం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థలాలను కొనుగోలు చేయడం జరిగిందని, సిరికొండ అంగడి బజార్ చెందిన భూములును ఎవరికి పట్ట చేయకుండా చూడాలని, తహసిల్దార్ దృష్టికి సిరికొండ విడిసి సభ్యులు తీసుకెళ్లారు . ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ సాయన్న, వైస్ చైర్మన్ శివ, క్యాషియర్ రాజా గణేష్ గౌడ్, కార్యదర్శి రాజన్న, సలాదారులు శ్రీనివాస్, దాసు, రైటర్ నర్సింగరావు, సభ్యులు నవీన్, శోభన్, గంగాధర్, ప్రవీణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# మైలారం ప్రైమరీ స్కూల్లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని మైలారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) మారుతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మారుతి మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పాఠశాల పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, దోమల నివారణకు తగిన జాగ్రత్తలు మరియు ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామ సెక్రటరీకి ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు, వంట ఆయాలకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సర్ధార్ పుటంకు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల గాంధీ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా ఎన్నికై సంవత్సర కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్ధార్ పుటం పురుషోత్తమరావు కు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల్లో పురుషోత్తమ రావుతో పాటు ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య, కోశాధికారిగా కంచి సత్యనారాయణలు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన, ఆ తర్వాత నియమితులైన రాష్ట్ర కార్యవర్గానికి గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మనమందరం కలిసి మున్నూరుకాపులను మరింత సంఘటితం చేస్తూ, సంక్షేమానికి, అభ్యున్నతికి ముందుకు సాగుదామని ఆకుల గాంధీ అన్నారు.







## వెంకటాపూర్ లో ఉచిత హెల్త్ క్యాంప్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
కామినేని హాస్పిటల్ – ఎల్. బి. నగర్ వారి సహకారంతో మంగళవారం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ దగ్గర కామినేని హాస్పిటల్ –ఎల్. బి. నగర్ సహకారంతో బీపీ, షుగర్ మరియు కంటికి సంబందించిన పరీక్షలు ఉచితంగా అందించడం జరిగింది.జ్వరం, జలుబు, బలానికి, నొప్పులకు సంబందించిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా వివిధ సమస్యలు ఉన్న గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన సూచనలు మందులు తీసుకోవడం జరిగింది.కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, కామినేని హాస్పిటల్స్ సిబ్బంది,గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొనడం జరిగింది.

## అప్నా పరివార్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో వైరా ఫిషరీస్ కాలనీ పాఠశాలకు 14000 రూపాయల విలువైన విద్యాసామాగ్రి పంపిణీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** వెలిశెట్టి నరసింహారావు బాల్య మిత్రుడు హైదరాబాద్ డిఆర్ డిఓ లో అబ్దుల్ కలాం మిస్సెల్ కాంప్లెక్స్ లో సైంటిస్ట్ గా పని చేస్తున్న సుందర్ నేతృత్వంలోని అప్నా పరివార్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వైరా ఫిషరీస్ కాలనీ పాఠశాలకు 14వేల రూపాయల విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు, ఏఏ పీసీ చైర్మన్ ఆది రజని ఆధ్వర్యంలో పిల్లలందరికీ విద్యాసామాగ్రి పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు మాట్లాడుతూ ఎక్కడో హైదరాబాదులో ఉన్న వ్యక్తుల అప్నా పరివార సంస్థ మా పాఠశాలకు ఈ రకంగా విద్యా సామాగ్రి పంపిణీ చేయడం అనేది వారి ఉదార స్వభావానికి నిదర్శనం అని తెలిపారు. అదే విధంగా పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయుల చాలా చక్కగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ పాఠశాలకు అనేక మౌలిక వసతులు దాతల ద్వారా సమకూర్చుతున్నారని ప్రతి కార్యక్రమంలో తనని ఇన్వాల్వ్ చేస్తున్నారని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు తన మిత్రుల ద్వారా పాఠశాలకు అనేక మౌలిక వసతులు సమకూర్చుతున్నారని అందులో భాగంగానే హైదరాబాద్ డిఆర్ డిఓ అబ్దుల్ కలాం మిస్సెల్ కాంప్లెక్స్ లో సైంటిస్ట్ గా పనిచేస్తున్న వెలిశెట్టి నరసింహారావు బాల్యమిత్రుడు సుందర్ నేతృత్వంలోని అప్నా పరివార్ సంస్థ ద్వారా ఈ పాఠశాలకు విద్యాసామాగ్రి సమకూర్చుకోవడం అభినందనయం అని, దాతలకు అభినందనలు తెలిపారు. ఏఏపిసి చైర్మన్ ఆది రజని మాట్లాడుతూ ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చిన తర్వాత పాఠశాల విద్యార్థుల్లో, పాఠశాలలో చాలా మార్పులు వచ్చాయని పిల్లలు కూడా పాఠశాలలో పెరిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి సైదులు, ఎఎపిసి చైర్మన్ ఆది రజని, ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు, ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ, కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు సంగెపు వెంకన్న, నరేష్, హుసేన్ బి, రమేష్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షకుల అభ్యున్నతి కోసం ఏకగ్రీవంగా ఎన్నిక - ఏఐటియుసి



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ కాటేదాన్ ప్రాంతంలో ఈ నెలలో తేది:23,24 జూన్ 2026 నాడు జరిగిన మున్సిపల్ సంఘం 4వ మహాసభలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా. ఈరోజు టి.ఎల్.ఎం గార్డెన్ లో ఘనంగా శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి టి ఆనంద్, మున్సిపల్ సంఘ అధ్యక్షులు. వై సాయిలు, కార్యదర్శి, ఏ రాజు, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ బి. మహేందర్,ప్రకాష్,కార్మికులు ఉషారాణి,శ్యామల,రేణుక, కృష్ణ, పెంటయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి మహర్షులు ప్రసాదించిన వరం జ్యోతిశ్శాస్త్రం



**ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ :**
మానవ జీవితంపై నవగ్రహాల ప్రభావం అద్భుతంగా ఉంటుందని, మానవాళికి మహర్షులు ప్రసాదించిన వరం జ్యోతిశ్శాస్త్రమని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని విజ్ఞాన్ విద్యాలయం లో మంగళవారం 'మానవ జీవితంపై గ్రహాల ప్రభావం' అను అంశంపై ప్రత్యేకంగా నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడుతూ అన్ని శాస్త్రాల్లో జ్యోతిశ్శాస్త్రం చాలా గొప్పదని తెలుపుతూ ఈ శాస్త్రం యొక్క విశిష్టతను వివరించారు. జగత్తంతా దైవం అధీనంలో ఉంటుందని, మానవులు అనుభవించే సుఖదుఃఖాలకు గ్రహ ప్రభావమే కారణమని ఆయన స్పష్టం చేశారు. గ్రహాలన్నీ దైవ స్వరూపమని, అవి వుండే స్థానాలను బట్టి ఫలితాలు ఇస్తాయని తెలిపారు. జ్యోతిశ్శాస్త్రంలో సిద్ధాంతభాగం, జాతకభాగం, ముహూర్తభాగం అను మూడు భాగాలు ఉన్నాయని, అందువల్ల దీనిని ' త్రిస్కంధ శాస్త్రం ' అంటారని, జాతకరీత్యాగానీ, గోచారరీత్యాగానీ గ్రహాలు మంచిస్థానంలో వున్నపుడు మంచి ఫలితాలు, దుస్థానంలో వున్నపుడు ప్రతికూలఫలితాలు ఇస్తాయని అన్నారు. పూర్వకాలం నుండి ఈ శాస్త్రం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ఈ శాస్త్రానికి ఎప్పటికీ ప్రజల ఆదరణ ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. నవగ్రహములలో రవి, కుజ, శని, రాహుకేతువులు నైసర్గిక పాపగ్రహములని, గురు, శుక్ర, బుధ, చంద్రుడు నైసర్గిక శుభ గ్రహములని తెలిపారు. నిత్యజీవితంలో ఎంతో ఉపయోగపడుతున్న జ్యోతిశ్శాస్త్రాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. నిత్య దైవారాధన వలనను, ప్రతికూల గ్రహాలకు శాంతి జరిపించుట వలనను జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ స్పష్టంచేశారు. ఈ సమావేశానికి విచ్చేసి ప్రజలకు, సమాజానికి ఎంతో ఉపయోగకరమైన విషయాలు తెలియజేసిన ఆయనకు విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి కృతజ్ఞతలు తెలిపారు.

## వైరా శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా

**వైరా, నేటి శుభోదయ :**
జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి, వైరా శాఖ గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణం కోసం రూ.80 లక్షలు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతన గ్రంథాలయ భవనం నిర్మాణంతో వైరా ప్రాంత విద్యార్థులు, యువత, పాఠకులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రంథాలయ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా గంగారావు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యజ్ఞనూరు సీతారాముడు, జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు తో కలిసి వైరా శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పాఠకులు, విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా వారు కోరిన పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, సమకాలీన అంశాలకు సంబంధించిన నూతన పుస్తకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించి భవన మరమ్మత్తులు చేపట్టడం, మున్సిపల్ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు



చేయడం, వాష్‌రూమ్‌లకు కొత్త తలుపులు అమర్చడం, విద్యుత్ లైటింగ్ పనులు చేపట్టడం, నూతన గ్రంథాలయ నేమ్‌బోర్డు ఏర్పాటు చేయడం వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్లం సంతోష్ గ్రంథాలయానికి మున్సిపల్ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చివరగా వైరా శాఖ గ్రంథాలయాన్ని ఆదర్శవంతమైన గ్రంథాలయంగా తీర్చిదిద్ది, విద్యార్థులు, యువతకు మెరుగైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ---
– ఉద్యోగ విరమణ పొందిన వారు కే సుబ్బారావు ఎస్ ఐ, సిహెచ్ వి. లక్ష్మణ్ రావు(ఆర్ ఎస్ ఐ), జి.వి. సుబ్బారావు (ఏఆర్ ఎస్ ఐ), కె. కృష్ణయ్య ఏఆర్ ఎస్ ఐ, బి. కృష్ణ రావు ఏఆర్ ఎస్ ఐ, వి. రామ్ ప్రకాష్ రావు ఏఆర్ ఎస్ ఐ, కె. శ్రీనివాసా చారి ఏఎస్ ఐ, సిహెచ్. వెంకటేశ్వర రావు ఏఎస్ ఐ, ఎస్ కే అబ్దుల్ హమీద్ ఏఎస్ ఐ, ఎం వి సత్యనారాయణ హెచ్ సి, వి.వెంకటేశ్వర్లు హెచ్ సి, కె. శ్రీనివాసరావు హెచ్ సి, ఎస్ కే లాల్ సాహెబ్ హెచ్ సి, కె. బుల్లయ్య హెచ్ సి.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సిఐ సర్వయ్య, ఆర్ఐలు కామరాజు, నాగుల్ మీరా, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## సర్ -2026 ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణపై మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్ష

**ఖమ్మం, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్ –2026 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఏఈఆర్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పురోగతిని సమీక్షించి, ప్రస్తుతం సుమారు 10 శాతం ఫారాల పంపిణీ పెండింగ్లో ఉన్నట్లు తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రేపటి నుంచి నింపిన ఫారాల సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. మ్యాపింగ్ కానీ, ఓటర్లు, జన్మతేదీ ధ్రువీకరణకు ప్రకారం ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 పత్రాల్లో ఏదైనా ఒకటి సిద్ధంగా ఉంచుకునేలా బిఎల్ఓ లు అవగాహన కల్పించాలని సూచించారు.ఫారాలు సేకరించే సమయంలో అవి పూర్తిగా నింపబడినాయా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని, అనంతరం యాప్‌లో వివరాలను అప్లోడ్ చేసే సమయంలో



ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏఈఆర్ఓ లు, సూపర్వైజర్లు, బిఎల్ఓ లకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ పర్యవేక్షణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం - సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు



**భద్రాచలం, నేటి శుభోదయ :** వెంకటాపురం మండలం, సుదిబాక గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మడప భాస్కర్ విద్యుత్ షాక్‌కు గురై శరీరంలో సుమారు 60 శాతం వరకు తీవ్ర కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ప్రాణాలు కాపాడుకోవడానికి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించగా, సుమారు రూ.20 నుండి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబం చికిత్స కోసం తమ పొలాలను కూడా విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక చికిత్స కొనసాగించే స్తోమత లేక తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే, ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ తెల్లం వెంకటరావు ని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, రోగిని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించి అవసరమైన వైద్య సేవలను అందించేలా చర్యలు చేపట్టారు.ఆసుపత్రిలో జనరల్ సర్జన్ అందుబాటులో లేని పరిస్థితుల్లో, స్వయంగా జనరల్ సర్జన్ అయిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు నాలుగు నుంచి ఐదు గంటలపాటు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ బి. దేవరాజ్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ తాటి మల్లేష్, డాక్టర్ నికిత, డాక్టర్ కౌండిన్య, నర్సింగ్ సిబ్బంది, అనస్థీషియా బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమిష్టిగా కృషి చేశారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన కేసుకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు స్వయంగా శస్త్రచికిత్స చేయడం అభినందనీయమని, ఆయన సేవాభావం ప్రభుత్వ వైద్య సేవల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం మెరుగు పడుతూ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.రోగి తల్లిదండ్రులు మాట్లాడుతూ "చికిత్స కోసం మా ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక మాకు దారి కనిపించని సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మా బిడ్డకు కొత్త జీవితం ఇచ్చారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాం " అని భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించగల సామర్థ్యం ఉందని, భద్రాచలం ఏరియా ఆసుపత్రి మరోసారి నిరూపించిందని స్థానిక ప్రజలు అభినం దిస్తున్నారు.

# పదవీ విరమణ పొందిన మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన నర్రా గురవయ్య (శానిటరీ జవాన్), పి. అబ్బు రాములు (డ్రైవర్)లను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఘనంగా సన్మానించారు. అదే సందర్భంగా పదవీ విరమణ పొందిన భాస్కర్ (వాచ్‌మెన్)కు కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌కు వారు ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో అందించిన సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# గోధుమవాగు బ్రిడ్జీపై గుంతల మరమ్మత్తులు ముమ్మరం



**కొత్తగూడెం, నేటి శుభోదయ :**
కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై ఏర్పడిన గుంతల మరమ్మత్తులు ముమ్మరంగా సాగుతున్నాయని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం పరిధిలోని రామవరం గోధుమవాగు బ్రిడ్జీపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతోపాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో మున్సిపల్ శాఖ ద్వారా మరమ్మత్తు పనులకు ఆదేశించారు. ఈ మేరకు మేయర్ మూడ్ గణేష్ మంగళవారం అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జీపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నా నేషనల్ హైవే అధికారులు ఘోరంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తమ భాధ్యతను విస్మరించారని అన్నారు. యేండ్ల తరబడి ఈ దుస్థితి నెలకొనడం వల్లే తాము రంగంలోకి దిగాల్సి వచ్చిందని, ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన ఈ మరమ్మతు పనులకు ఆదేశించామని స్పష్టం చేశారు. వాహనదారులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, కూరపాటి సుధాకర్, జి వెంకటేశ్వర్లు, నాయకులు ఎండి యూసుఫ్, ధర్మరాజు, పి సత్యనారాయణాచారి తదితరులు వున్నారు.

# కేపీహెచ్‌బీ ఫేజ్-15లో అక్రమ షెడ్ నిర్మాణంపై స్థానికుల ఆందోళన

## - అధికారుల విచారణకు డిమాండ్



**కూకట్పల్లి, నేటి శుభోదయ :**
కేపీహెచ్‌బీ ఫేజ్–15లోని ది జంగిల్ బుక్ పార్క్ సమీపంలో నిర్మిస్తున్న భారీ షెడ్‌పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే జీహెచ్‌ఎంసీ అధికారులు స్థలాన్ని పరిశీలించాలని వారు కోరుతున్నారు.ప్రధాన రహదారి పక్కనే నిర్మిస్తున్న ఈ షెడ్ కారణంగా డ్రైనేజీ, రహదారి వినియోగం, ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భవన నిబంధనల అమలుపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఏవైనా ఉల్లంఘనలు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రజలకు బిఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

## - ఖానాపురం హవేలీ ఇన్‌చార్జి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్





**ఖమ్మం, నల్గొండ, నేటి శుభోదయ :**
ఖమ్మం నియోజక వర్గంలోని ఖానాపురం హవేలీ ప్రాంతంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖానాపురం హవేలీ ఇన్‌చార్జి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓ లు) ను కలిసి, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ విధానం, ఇప్పటివరకు పంపిణీ చేసిన శాతం, ఇంకా పంపిణీ చేయాల్సిన ఫారాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్యూమరేషన్ ఫారం తో పాటు అవసరమైన సందర్భాల్లో ఉపయోగించే ఫారం -6 (కొత్త ఓటరు నమోదు), ఫారం -7 (ఓటరు పేరును తొలగించేందుకు), ఫారం -8 (ఓటరు వివరాల సవరణ, మార్పులు చేయడానికి) దరఖాస్తులపై కూడా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన వారికి వాటిని నింపడంలో సహకరించాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తయ్యే వరకు బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓ లు) నిర్వహించే విధుల్లో వారికి అన్ని విధాలా సహకారం అందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఫారాలు నింపడంలో అవగాహన లేని కుటుంబాలకు దగ్గరుండి సహాయం చేయడంతో పాటు, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును పరిరక్షించడం రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజక వర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమంపైనే పూర్తి స్థాయిలో దృష్టి సారించి ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. అవసరమైన పత్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మీ సేవ ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు దరఖాస్తు చేయించేందుకు కూడా పార్టీ నాయకులు సహకరిస్తారని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఏవైనా సమస్యలు, అవకతవకలు లేదా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు కనిపిస్తే వెంటనే స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు లేదా బీఎల్‌ఏలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి అంశాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్థానిక బిఎల్‌ఓ లు, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలను సందర్శించిన ఆడిటర్



**ఏన్కూర్, నేటి శుభోదయ :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ నుండి ఏర్పాటుచేసిన సోషల్ ఆడిటర్ చైతన్యకుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వసతులు, వంటగది, తరగతి గదులు, త్రాగునీటి తదితర సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మాని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల వినియోగం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు వరకు ఈ తనిఖీలు ప్రతి పాఠశాలలో జరుగుతాయని ఆయన తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి భూక్య లచ్చిరాం ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, నిర్మల, చైతన్య, సత్యవతి, లత, నాగమణి, సదా కోన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన అనిల్ కుమార్ ను సత్కరించిన ఆకుల గాంధీ



**ఖమ్మం, నేటి శుభోదయ :**
భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఖమ్మం శాఖలో పనీ చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన అనిల్ కుమార్ ను లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సమాఖ్య (ఎల్ఐఏఎఫ్ఐ) మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆకుల గాంధీ సత్కరించారు. ఎల్ఐసీ కార్యాలయంలోని ఎంప్లాయిస్ క్లబ్ రూంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆకుల గాంధీ మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి అనిల్ కుమార్ చేసిన కృషి,సేవలు మర్చిపోలేమని ఆయన తనకు సన్నిహిత మిత్రుడు,ఆత్మీయుడని అని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్, లింగయ్య, వనిత, భద్రయ్య, రామలింగం, సురేష్, మధుసూదన్, హనుమంతరావు, శ్రీనివాసరావు, చక్రపాణి,వీరయ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మిరప నర్సరీలు నర్సరీ చట్టం ప్రకారం విత్తనాలు పెంచాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
తెలంగాణ ప్రభుత్వం వారు కల్తీ నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్దీకరణ 2017 ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూధన్ పేర్కొన్నారు. మంగళ వారం కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామంలో నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు లో పాల్గొని, వైరా డివిజన్ మిరప నర్సరీ యజమానులకు పలు సూచనలు చేశారు. నర్సరీ చట్టం 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహించ కూడదు. ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు, నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారు ను పెంచాలి.రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి. నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలి. నర్సరీ లైసెన్స్ నంబరు తో ముద్రించిన బిల్లు మాత్రమే కొనుగోలుదారుకు, రైతులకు ఇవ్వాలి. నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. న ర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలతో నారు పోసిన వారి పై రూ.50,000–/ (అక్షరాల యాభై వేల రూపాయలు మత్రమే) జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు కూడా విధించి, నర్సరీ లైసెన్సును శాశ్వతంగా రద్దుపరిచి నర్సరీని మూసివేయబడును. ఈ సదస్సు లో వైరా డివిజన్ ఉద్యాన అధికారి డా. ఆకుల వేణు, ఉద్యాన విస్తర్ణ అధికారి సత్యేంద్ర కుమార్, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.







## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి




**నిజామాబాద్, నేటి శుభోదయ :**
మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,స్వయం ఉపాధి పొందాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యాక్ భవనంలో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.మైనార్టీ శాఖ ప్రత్యేకంగా శిక్షణ అందించి కుట్టు మిషన్లు అందించడం అభినందనీయమన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా కుట్టు మిషన్ లకు సంబంధించి పీఎం విశ్వకర్మ పథకం అందుబాటులోకి తీసుకువచ్చిందని గుర్తుచేశారు.ప్రస్తుతం మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 500 కుట్టు మిషన్ల ను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశ వేణు,బీజేపీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు అభివృద్ధి పై చర్చకు రావాలి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ నేతలకు పాలేరు అభివృద్ధి కనిపించటం లేదని, బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొడాలి గోవింద రావు సవాల్ విసిరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభివృద్ధిని చూసి తట్టుకోలేక మంత్రి శ్రీనివాసరెడ్డి పై అవాకులు, చెవాకులు పేలుతు న్నారన్నారు. సొంత మండలం లోనే హద్దులు తెలియని నాయకులు మంత్రి పై విమర్శలు చేయటం సిగ్గుచేటు అన్నారు. పాలేరు లో కనివిని ఎరగని రీతిలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ కనుమ రుగు కావటం ఖాయమనీ పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసున్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాలేరు ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, రాయపూడి నవీన్, దోసపాటి శేఖర్, చిలకబత్తిని వీరబాబు, కైలాసపువెంకటేష్, కడియాల నరేష్, సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని 47వ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ



**మంథని, నేటి శుభోదయ :**
లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని 2026–27 సంవత్సరానికి సంబంధించిన 47వ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం మంథనిలోని ఎంఎంఆర్ బ్యాంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా మాజీ గవర్నర్ (పీడీజీ ) డాక్టర్ ఆర్. విజయ ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా వ్యవహరించి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడిగా లయన్ మేడగోని వెంకటేష్, కార్యదర్శిగా లయన్ ముస్కుల లోకేందర్ రెడ్డి, కోశాధికారిగా లయన్ మందల మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెండ్రు సుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమానికి జిల్లా కేబినెట్ కార్యదర్శి లయన్ వొల్లాల కృష్ణహరి, జిల్లా కేబినెట్ ట్రెజరర్ లయన్ కొల్లూరి ఆనందం, రీజియన్ చైర్పర్సన్లు లయన్ రేకులపల్లి శశాంక, లయన్ కావేటి రాజగోపాల్, జోన్ చైర్పర్సన్లు లయన్ సదుల వెంకటేశ్వర్లు, లయన్ వెల్పుల రమేష్, లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు అతిథులుగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మేడగోని వెంకటేష్ మాట్లాడుతూ.... సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. సభ్యుల సహకారంతో క్లబ్ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు

## ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ముగిసిన పల్స్ పోలియో కార్యక్రమం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో ఈ నెల జూన్ 28 నుండి 30 వరకు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు.కార్యక్రమం తొలి రోజు అయిన జూన్ 28 (ఆదివారం) నిర్వహించిన పోలియో బూత్ లో పోలియో చుక్కలు వేయటం లో జిల్లాలోని 1,25,322 మంది 0–5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం లక్ష్యంగా ఉన్న 1,31,642 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రెండవ , మూడవ రోజుల్లో నిర్వహించిన గృహ సందర్శన లో జిల్లావ్యాప్తంగా 3,50,774 ఇండ్లను ఆరోగ్య సిబ్బంది సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 298 ఇళ్లు ఎక్స్ మార్క్ ఇండ్లు, గా గుర్తించబడినట్లు పేర్కొన్నారు. ఈ ఇళ్లలో అందుబాటులో లేని చిన్నారులను యు ఐ పి లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు తిరిగి సందర్శించి పోలియో చుక్కలు వేయడంతో పాటు, ఆయా ఎక్స్ మార్క్ లను పూర్తిగా తొలగించే చర్యలు చేపడతారని వెల్లడించారు.జిల్లాలో మొత్తం 1,31,642 మంది చిన్నారుల లక్ష్యానికి గాను 99.3 శాతం మేర పోలియో చుక్కలు వేయడం జరిగిందని, మిగిలిన అర్హులైన చిన్నారులను కూడా త్వరితగతిన గుర్తించి పోలియో చుక్కలు అందించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు సహకరించిన తల్లిదండ్రులందరికీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహించే యు. ఐ. పి. లో ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొని, పిల్లలకు నిర్దేశిత సమయానికి అన్ని టీకాలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రఘునాథపాలెంలో ఆయిల్పామ్ మెగా ప్లాంటేషన్ ప్రారంభం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండా గ్రామంలో 45 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్పామ్ మెగా ప్లాంటేషన్ను జిల్లా ఉద్యానాధికారి ఎం.వి. మధుసూదన్ మొక్క నాటి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్పామ్ సాగును చేపట్టాలని సూచించారు. ఆయిల్పామ్ పంటకు కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు, ఒకసారి నాటితే సుమారు 30 సంవత్సరాల పాటు ఆదాయం అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్పామ్ సాగుకు ఎకరానికి రూ.51,000 వరకు రాయితీ అందిస్తోందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, గోద్రెజ్ ఫీల్డ్ ఆఫీసర్ చందు రైతులు పాల్గొన్నారు.



# నిర్దవెల్లిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కేశంపేట, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన అనిసాకు రూ.50 వేల, కటికె నాగమణికి రూ.47 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. ఆరోగ్యశ్రీతో పాటు సీఎం సహాయనిధి ద్వారా అదనపు ఆర్థిక సహాయం అందడం వల్ల నిరుపేద కుటుంబాలపై పడుతున్న వైద్య భారం కొంతవరకు తగ్గుతోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు వేగంగా సహాయం అందుతోందని



తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరేలా గ్రామపంచాయతీ కృషి చేస్తుందని చెప్పారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సపూరా ఆమేర్, వార్డు సభ్యులు నాగరాజు, చంద్రయ్య, రమేష్ నాయక్, చెన్నయ్య, రాము, రిజ్వానా బేగం, మంజులతో పాటు నాయకులు దిద్దెల జంగయ్య, ముత్యాలు, మల్లేష్, ఖాజా పాషా, షాబొద్దీన్, భాస్కర్, సిద్ధచారి, మజహర్, కారోబార్ శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటిడివో పి. రమేష్

**ఏన్కూర్, నేటి శుభోదయ :** మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మంగళవారం వైరా గిరిజన సంక్షేమ సహాయ అధికారి (ఏటీడీవో) పి.రమేష్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి,మెను అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల శుభ్రత,స్టోర్ రూమ్ లో నిత్యవసర సరుకుల నిల్వ, స్టాక్ రిజిస్టర్, పాఠశాల రికార్డులను పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పీరియడ్ ప్లాన్, లెసన్ ప్లాన్, అకడమిక్ క్యాలెండర్ ను అమలు చేయాలని ఉపాధ్యాయులను సూచించారు.అలాగే పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకు





న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు , ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఆహార నాణ్యత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** జూలూరుపాడు మండలం జూలూరుపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను పరిశీలించారు. ఏడో, ఎనిమిదో తరగతి విద్యార్థినుల తో మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినుల ఔటింగ్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, బాలికలను తల్లిదండ్రులు లేదా అధికారికంగా అనుమతించిన సంరక్షకులతో మాత్రమే బయటకు పంపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించారు.అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్ మరమ్మతులు ఆలస్యమవుతున్న కారణాలను అడిగి తెలుసుకుని, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పాఠశాలలో నమోదైన విద్యార్థుల సంఖ్య, హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సందర్భంగా పప్పు పలుచగా ఉండటంతో పాటు నాణ్యత లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఆహార నాణ్యతలో లోపాలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత





విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తాగునీరు, పరిశుభ్రత, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపుతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్ది విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు మరింత విశ్వాసం కలిగేలా విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, పోషకాహార నాణ్యతను మరింత మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు . ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి,ఎంఈఓ జుంకీలాల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా చంద్రధన బీజేపీ నాయకులు




**తలకొండపల్లి, నేటి శుభోదయ :** మానవత్వం చాటుకున్న చంద్రధన గ్రామ బిజెపి నాయకులు,రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో బీజేపీ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఓర్సు శ్రీశైలం కుటుంబానికి రూ.33 వేల ఆర్థిక సాహయం అందజేయడం జరిగింది.చంద్రధన గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకులు ఓర్సు శ్రీశైలం సోదరుడు, పెద్దన్నయ్య ఓర్సు రాజు, గత వారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు భారతీయ జనతా పార్టీ చంద్రధన గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు కలిసి వడ్డే శ్రీశైలం కుటుంబానికి రూ.33,000/- వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఓర్సు రాజు కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బీజేపీ పార్టీ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని,నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రధన గ్రామ బీజేపీ నాయకులు,సీనియర్ నాయకులు భగవంతు, సుభాష్,మాజీ వార్డు సభ్యులు ఎద్దుల వెంకటేష్, రాజు యాదవ్, ముసలి శాంతులు,కృష్ణవేణి కుమ్మరి శేఖర్, వాళ్లది శేఖర్, ఎరుగుమోను జంగయ్య, బోదాసు శంకర్, అయ్యప్ప చారి, నార్ల శేఖర్, కుమ్మరి మల్లేష్, మారమని మల్లేష్, మట్ట తిరుపతయ్య, ఫాలాది పాండు, నరసింహ,బజార్ల శేఖర్, అంజన్ రెడ్డి, ఆవుల వెంకటేష్, నిద్రము నరేష్, దన్నెడు రాజు,శ్రీనివాసు,చంద్రశేఖర్, రావిచెట్టు కుమార్, మంగలి శీను, నాగరాజు,కుమ్మరి సురేష్,పుణ్య నాయక్ తదితరులు, అలాగే ఓర్సు శ్రీశైలం కుమార్, కృష్ణయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ బుక్స్ గోడౌన్లు సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల మమతా రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్‌లో అధిక ధరలకు పుస్తకాలు విక్రయించడం, పాఠశాల లోగోలతో నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలను తల్లిదండ్రులకు బలవంతంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో విద్యార్థి సంఘాలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాయి.ఈ విషయాన్ని జిల్లా డీఈఓ, అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వెంటనే స్పందించారు. విద్యాశాఖ మండల విద్యాధికారి శైలజ విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో తనిఖీలు నిర్వహించి రెండు గోడౌన్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నాయని, నోటు బుక్లను సైతం తల్లిదండ్రులకు బలవంతంగా కొనుగోలు చేయిస్తూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల లోగోలతో నోటుబుక్కు, పాఠ్యపుస్తకాలు విక్రయించడం నిషేధం అయినప్పటికీ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ విధానాన్ని కొనసాగిస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని వారు విమర్శించారు.ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఈ తరహా అక్రమాలపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మంద సురేష్, ఐసా జిల్లా కార్యదర్శి జెమ్మి అశోక్, బీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు బాబు, పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి రాము, గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, బీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, విద్యార్థి సంఘ నాయకులు శ్రీధర్, పవిత్ర, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఐదుగురు సిబ్బందికి ఘన వీడ్కోలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందికి మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు.సుదీర్ఘకాలం పాటు ఎలాంటి రిమార్కులు లేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించిన వారిని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు.రిటైర్ అయిన సిబ్బందికి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ పొందిన వారిలో ఏఎస్ఐలు అంగూర్ సుదర్శన్,మహమ్మద్ అబ్దుల్ వహాబ్,ఏఆర్ ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ హకీం,హెడ్ కానిస్టేబుల్ ఎం.ఏ.అజ్మత్,సీనియర్ అసిస్టెంట్ తాకూర్ ఆషా కుమారి ఉన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్.శుభం ప్రకాష్,ఇతర పోలీసు అధికారులు,రిటైర్ అయిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యం — సమన్వయంతో పనిచేయాలి : మంత్రి కొల్లు రవీంద్ర గారు...

**పెనమలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లాస్థాయి స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (SIR) కార్యక్రమం నిర్వహణ...**



**పెనమలూరు, నేటి శుభోదయ :**
పెనమలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (SIR) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతం,క్షేత్రస్థాయిలో కార్యాచరణ, నాయకులు—కార్యకర్తల సమన్వయంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు...ఈ సందర్భంగా జిల్లాలోని ఎమ్మెల్యేలు,SIR కార్యక్రమం ఉద్దేశ్యం,అమలు విధానం,బూత్ స్థాయి నిర్వహణ,క్షేత్రస్థాయి బాధ్యతలు, కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా అవగాహన కల్పించారు,ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది...ఈ సమావేశంలో పెనమలూరు ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ గారు,గన్నవరం ఎమ్మెల్యే శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గారు,గుడివాడ ఎమ్మెల్యే శ్రీ వెనిగళ్ల రాము గారు,పామర్రు ఎమ్మెల్యే శ్రీ వర్ల కుమార్ రాజా గారు,పెడన ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు,కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీ వీరంకి గురుమూర్తి గారు,పాల్గొన్నారు...ఈ సందర్భంగా జిల్లా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు మాట్లాడుతూ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం,అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు...రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు జోగి రమేష్,అంబటి రాంబాబు,పేర్ని నాని,దేవినేని అవినాష్ వంటి వైసీపీ నేతలు బాధ్యతారాహిత్యంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు,ఇటీవల అమరావతిలో జరిగిన పరిణామాలపై స్పందిస్తూ,కొందరు వైసీపీ నాయకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు,ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు...వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, రైతులకు అవసరమైన యూరియా,డీఏపీ తదితర ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు...అనంతరం SIR కార్యక్రమాన్ని గ్రామ,వార్డు, బూత్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులతో సమీక్ష నిర్వహించి,పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర గారు పిలుపునిచ్చారు...

## శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలి

**- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ (ఐయుఎంఎల్) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు షేక్ బాజీ బాబా**





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ముందు నడపబడుతున్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్ ) పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా ఖమ్మం పట్టణ ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కనీస సెల్లార్ పార్కింగ్ లేకుండా ప్రధాన రహదారిపై ఇష్టారాజ్యంగా కళాశాల నడుపుతూ , ప్రధాన రహదారిపై ప్రయాణం చేస్తున్నటువంటి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తూ కళాశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని షేక్ బాజీ బాబా ఆరోపించారు. వందల మంది విద్యార్థులతో కళాశాలలను నడుపుతున్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య అహంకారమైనటువంటి ధోరణిని అవలంబిస్తున్నారని, ఆయన ఆరోపించారు.టాక్స్ పే చేస్తూ ప్రయాణం చేస్తున్నటువంటి ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,ఇట్టి విషయంలో ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు. పొద్దున, సాయంత్రం వేళల్లో తీవ్రమైన ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆయన అన్నారు. సామాన్యులకు ఫైన్ వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఈ కళాశాల ముందు ట్రాఫిక్ జామ్ అవుతున్నా కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ట్రాఫిక్ పోలీసులు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఖమ్మం పట్టణ ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ దృష్టికి పలుసార్లు తీసుకెళ్లిన కూడా ఆయన స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. సామాన్య ప్రజలు ప్రయాణం చేసేటప్పుడు తప్పిదాలు జరిగినప్పుడు చలాన్లు, ఫైన్లు వేస్తున్న ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు శ్రీ చైతన్య విద్యాసంస్థల పై ఎందుకు ప్రేమ చూపిస్తున్నారు వారే తెలియపరచాలని ఆయన అన్నారు.ప్రధానంగా వైరా రోడ్ లోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ముందు ఉన్నటువంటి శ్రీ చైతన్య కళాశాల ముందు నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్నా కూడా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదని, ఎందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవడంలో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కనీసం సౌకర్యాలు లేకుండా పార్కింగ్ సౌకర్యాలు లేకుండా ఒక పెద్ద కార్పొరేట్ కళాశాలను నిర్వహిస్తున్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య తమ అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. తక్షణమే చర్యలు తీసుకొని ట్రాఫిక్ పోలీసులు అక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రధాన రహదారిపై ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'బెస్ట్ అవైలబుల్' సీట్ల కేటాయింపులో భారీ అక్రమాలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, మంచి ఆశయంతో ప్రవేశపెట్టిన 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్' పథకం క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతోంది అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పేద, దళిత వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యాభాగ్యం కల్పించాలనే ప్రభుత్వ సత్సంకల్పానికి కొందరు కిందిస్థాయి ఉద్యోగులు తూట్లు పొడుస్తున్నారు. లాటరీ నిర్వహణ పేరుతో తెర వెనుక పెద్ద నాటకమే నడుపుతూ, అర్హులైన అనామక పేద పిల్లల భవిష్యత్తుతో ఆట ఆడుకుంటున్నారు. తమకు కావాల్సిన వారికి, సొంత బంధువుల పిల్లలకు పేరున్న పెద్ద కార్పొరేట్ స్కూళ్లలో సీట్లు వచ్చేలా ముందే 'ఫిక్సింగ్' చేసుకుంటున్నారనే ఘోరమైన నిజాలు వెలుగుచూస్తున్నాయి. టాప్' స్కూళ్లు వాళ్లకే, సామాన్యులకు మొండిచేయే ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వందలాది మంది నిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి భవిష్యత్తు దక్కుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే, సీట్ల కేటాయింపు కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియ కేవలం కంటితుడుపు చర్యగానే సాగుతోందనే ఆరోపణలు అడుగు అడుగున వెల్లువెత్తుతున్నాయి. లోపాయికారీ ఒప్పందాలతో ఏ స్కూలు ఎవరికి కేటాయించాలో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ముందే డిసైడ్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా, అన్ని వసతులు ఉన్న టాప్-క్లాస్ కార్పొరేట్ పాఠశాలల సీట్లన్నీ అధికారుల బంధుగణానికే దక్కుతున్నాయి. ఎలాంటి సిఫార్సులు లేని, పేద పిల్లలకు మాత్రం మౌలిక వసతులు సరిగ్గా లేని చిన్నపాటి స్కూళ్లను కేటాయించి చేతులు దులుపుకుంటున్నారు.పారదర్శకత లేని లాటరీ విధానంచిటీలు తీసే సాంప్రదాయ లాటరీ పద్ధతిలో సిబ్బంది తమకు అనుకూలమైన విధంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏయే స్కూళ్లలో ఎన్ని సీట్లు ఉన్నాయి? ఏ ప్రాతిపదికన కేటాయిస్తున్నారు? అనే కనీస సమాచారాన్ని కూడా అందుబాటులో ఉంచడం లేదు. అంతా రహస్యంగా, ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ సీట్ల దందా సాగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ సార్ తక్షణమే స్పందించండి ఈ భారీ అవకతవకలపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధితులు, విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన లాటరీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన కిందిస్థాయి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం జరిగిన అపారదర్శక సీట్ల కేటాయింపును పూర్తిగా రద్దు చేసి, పునఃసమీక్ష చేయాలని తల్లిదండ్రులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. ఇకనైనా ఇలాంటి అక్రమాలకు తావులేకుండా, అందరి సమక్షం లో, పూర్తి పారదర్శకంగా జరగాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.లాటరీ ముందే వారే చిట్టి మీద స్కూల్ పేరు అతని పేరు ముందే వ్రాసి అక్రమాలకు పాల్పడ్డారు. ఓ అధికారి బంధువులకు మాత్రం హార్వెస్ట్ స్కూల్లో సీట్లు వస్తాయి. అదేలా సాధ్యం ద్వారా అందరికీ సమానంగా, న్యాయబద్ధంగా సీట్లు చిట్టీలో నంబర్లు వేసి స్కూలు కేటాయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. నూతన ప్రక్రియను చేపట్టాలని పౌర సమాజం కోరుతోంది. అప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని, నిజమైన పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని బాధితులు నమ్ముతున్నారు.




## తాత్కాలిక మార్కెట్ యాడ్ ను సందర్శించిన బిజెపి నాయకులు



**మంథని, నేటి శుభోదయ :** మంథని పట్టణ భారత జనతా పార్టీ బృందం ఆధ్వర్యంలో తాత్కాలికంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ ని చికెన్ మటన్, ఫిష్ మార్కెట్ ను మంగళవారం సందర్శించారు. గతంలో భారతీయ జనతా పార్టీ మంథని పట్టణంలో పాత మార్కెట్ స్థానంలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్త ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. మరి ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. కానీ పాత మార్కెట్ కూల్చివేసిన అనంతరం దానిపై ఆధారపడ్డ వ్యాపారస్తులను వారి అవసరాలను మున్సిపల్ అధికారులు, నాయకులు పూర్తిగా విస్మరించడం సరికాదన్నారు. పాత నిర్మాణాలను కూల్చేముందే తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ ని చికెన్, మటన్, ఫిష్ సెంటర్లను ఏర్పాటు చేసి అనంతరం వ్యాపారస్తుల్ని అందులోకి మార్చి పాత నిర్మాణాల్లో కూల్చివేస్తే బాగుండేది. ప్రభుత్వం ఈ మార్కెట్ కోసం కేటాయించిన నిధులను తాత్కాలిక నిర్మాణాలకు అదే విధంగా కొత్త నిర్మాణానికి కలిపి వ్యయం చేయాలి. కానీ కూరగాయల మార్కెట్ దారులకు మున్సిపాలిటీ తాత్కాలిక నిర్మాణాలను నిర్మించి చికెన్, మటన్ ఫిష్ సెంటర్ల వ్యాపారస్తులకు మీరే నిర్మించుకోవాలని హుకుం జారీ చేయడం ఏంటని ప్రజా ముఖంగా ప్రశ్నించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మంథని నుండి మేము ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాం. కూరగాయల వ్యాపారస్తులకు తాత్కాలిక నిర్మాణాలుఎలాగైతే చేశారో అలాగే చికెన్ మటన్ ఫిష్ వ్యాపారస్తులకు కూడా తాత్కాలిక నిర్మాణాలను వెంటనే నిర్మించాలన్నారు.. మార్కెట్ పరిసరాలలో సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలి భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, నాన్ వెజ్ మార్కెట్ కి తప్పనిసరిగా తాత్కాలిక డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలి. మార్కెట్కు వచ్చే దారిలో డ్రైనేజీ కాలువపై రహదారి పైన ఏర్పడ్డ గుంతను వెంటనే సవరించాలన్నారు. మార్కెట్లో 90 శాతం పూర్తిగా పేదవాళ్లే కూరగాయలు అమ్మి కుటుంబ పోషణ చేసుకుంటున్నారు కాబట్టి అందరికీ సమానంగా మార్కెట్ అయ్యేలాగా ఏర్పాట్లు చేయాలి. ఈ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా మార్కెట్ పరిసరాల్లో బ్లీచింగ్ చల్లించాలి. ప్రజా శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పైన పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మంథని బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్ శ్రీరామోజు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు మండల మైనార్టీ మోర్చా చాంద్ పాషా తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి, కౌన్సిలర్ బండి శ్రీధర్

**వరంగల్, నేటి శుభోదయ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పారదర్శకంగా చేపట్టాలని 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ అన్నారు.మంగళవారం పురపాలక సంఘం పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు ఇన్చార్జి మరియు 49వ బూత్ ఇన్చార్జి బిఎల్ఎ సీపతి రాజు ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందించే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్, వారితోపాటు 3వ వార్డు కౌన్సిలర్ మౌనిక వేణు,కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బండి శ్రీశైలం గౌడ్,విచ్చేసి 16వ వార్డు నగర వీధిలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను వార్డ్ కౌన్సిలర్ పంపిణీని పరిశీలించారు.బీఎల్వోలు అందిస్తున్న ఓటరు నమోదు దరఖాస్తుల పంపిణీపై ఆరా తీశారు. ఇంటింటికీ తిరుగుతూ ఫారాలు అందిన విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి శ్రీధర్ మాట్లాడుతూ..బీఎల్వోలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్ల



పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, బిఎల్ఓ షీలా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకులు బాసాని నాగేశ్వరరావుని పరామర్శించిన తెలుగుదేశం జిల్లా నేతలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం, సత్యనారాయణపురం గ్రామ నివాసి, తెలుగుదేశం నాయకులు బాసాని నాగేశ్వరరావు ముదిగొండ దగ్గర ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఖమ్మంలోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ అడహక్ కమిటీ సభ్యులు కొండబాల కరుణాకర్ , జిల్లా నాయకులు వనమా వాసు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వరరావు తదతరులు మంగళవారం మమత హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. వారు డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. డాక్టర్ వారికి పెద్ద ప్రమాదం తప్పిందని వారి ఆరోగ్య పరిస్థితిని టిడిపి నాయకులకు వివరించారు. త్వరగా కోలుకుంటారని అన్నారు. నాయకులు వారు త్వరగా కోలుకోవాలని పార్టీ వారికి అండగా ఉంటుందని వారి కుమారులు నవీన్ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు . వారి వెంట టిడిపి నాయకులు నాగార్జున శ్రీనివాస్ , పాలడుగు క్రిష్ణప్రసాద్ , నున్నా నవీన్ చౌదరి



, రాయల కోటేశ్వరరావు , కర్నాటి అశ్వనీకుమార్ , నల్లమోతు సత్యనారాయణ , కామినేని శ్రీనివాస్ రావు , నామా ఉపేందర్ , మల్లెంపాటి లహరిన్ , పరిటాల నాగార్జున తదితరులు వున్నారు.

## మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం : షబ్బీర్ అలీ

**నిజామాబాద్, నేటి శుభోదయ :** మైనార్టీ మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.నిజామాబాద్ న్యాక్ సెంటర్లో మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.జిల్లాలో రూ.1.02 కోట్లతో 1,700 కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని,అందులో నిజామాబాద్ అర్బన్‌కు చెందిన 500 మంది మహిళలు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా,నూడా చైర్మన్ కేశ వేణు,ప్రజాప్రతినిధులు, అధికా




రులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**నిజామాబాద్, నేటి శుభోదయ :** బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను మంగళవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు.బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో కొనసాగింది.ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో ప్రభుత్వ సలహాదారు,స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్నారు.సరిపడా కోరంను నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు.ఎక్స్ అఫిషియోను కలుపుకుని మొత్తం 39 మందికి గాను,పూర్తి స్థాయిలో 39 మంది సభ్యులు హాజరయ్యారు.ఆయా కేటగిరీల వారీగా కో ఆప్షన్ పదవి కోసం వచ్చిన ప్రతిపాదనల మేరకు పేర్లను చదువుతూ,చేతులు ఎత్తే పద్ధతి ద్వారా నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు.ఎన్నిక ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రకటించిన తదుపరి 12 మంది ఎంఐఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిస్కరిస్తున్నామని ప్రకటించి సమావేశం హాల్ నుండి బయటకు వెళ్లిపోయారు.మిగతా సభ్యులతో ఎన్నిక ప్రక్రియను కొనసాగించారు.నాలుగు కోఆప్షన్ పదవులకు గాను మొత్తం 35 దరఖాస్తులు రాగా,పేర్లను చదువుతూ,చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా నిబంధనలను పక్కాగా పాటిస్తూ,వీడియో చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నిక ప్రక్రియ జరిపించారు.మెజారిటీ సభ్యుల (19 మంది) మద్దతు మేరకు దండు సంగ్రామ్,మాసుల లక్ష్మి ,మహమ్మద్ ఇమ్రాన్,రఫీయా బేగంలు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ జాదవ్ కృష్ణ ప్రకటించారు.నూతనంగా కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి నియామక ధృవీకరణ పత్రాలు అందజేశారు.కో






ఆప్షన్ ఎన్నికను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందలు తెలియజేశారు.ఈ ఎన్నిక ప్రక్రియలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ వీఠల్,ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరులో మార్పు రావాలి..



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నగరపాలక సంస్థలో ఆయా విభాగాల అధికారుల్లో మార్పు రావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.మంగళవారం నగరపాలక సంస్థ మొదటి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నగరంలోని అన్ని డివిజన్లలో అనేక సమస్యలు పేరుకుపోయాయన్నారు.కనీస మౌలిక సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడం ఇబ్బందికరమైన విషయమన్నారు.అలాగే కార్పొరేటర్లకు సంబంధిత అధికారులు స్పందించడం లేదని,ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.స్పెషల్ ఫండ్ లేకపోవడంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్,కళాభారతి తదితర పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయన్నారు.అనుకున్న స్థాయిలో పనులు జరగకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.యూడీఎఫ్ ఫండ్ కోసం కృషి....తెలంగాణలోనే అతిపెద్ద నగరంగా నిలిచిన నిజామాబాద్ కు అర్బన్ డెవలప్మెంట్ ఫండ్ తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు.యూడీఎఫ్ కింద రూ.400 కోట్లు వచ్చే అవకాశం ఉందని,ఇటీవలే ఇందుకు సంబంధించిన డీపీఆర్ తయారు చేయించామన్నారు.అలాగే మరో కేంద్ర పథకం కింద రూ.200 కోట్ల కోసం కూడా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.ప్రధానంగా నగరంలో యూజీడి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ కార్పొరేటర్ల నిలదీత...కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు పలు సమస్యలను ప్రస్తావించారు.ఎజెండాకు ముందు తమ సమస్యలను వినాలంటూ పట్టుబట్టారు.దీంతో కార్పొరేటర్లందరికీ మాట్లాడే అవకాశాన్ని కల్పించారు.ప్రధానంగా మురికి కాలువలు శుభ్రం చేసే కార్మికుల సంఖ్యను పెంచాలని చెప్పారు.ఏళ్లుగా ఉన్న సమస్యలపై ఎన్నిసార్లు వినతులు అందించిన అధికారులు స్పందించడం లేదని ప్రశ్నించారు.శానిటేషన్ చాలా పెద్ద సమస్యగా మారిందని,ప్రజల నుంచి ఒత్తిడి పెరుగుతుందన్నారు.జెసిబిలు ఎక్కడికి వెళ్తున్నాయో తెలియడం లేదని,డీజిల్ కి మాత్రం బిల్లులు పెడుతున్నారన్నారు. యూజిడి పనులకు 180 మంది సిబ్బంది ఉండాల్సింది,కానీ 30 మంది మాత్రమే పనిచేస్తున్నారని,ఇలా అయితే పనులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు.

## మా ఉపాధిని మా కుటుంబాలను రోడ్డుపాలు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



**మంథని, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత 15 సంవత్సరాల నుండి మానేరు నదిలో ఇసుక లోడింగ్ లేబర్ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాము. ముత్తారం మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ట్రాక్టర్ ఓనర్లు మా లేబర్ స్థానంలో జేసిబి, డోజర్లతో ఇసుకను తోడుకుంటూ మా ఉపాధిని దెబ్బతీస్తున్నారు. వీరి చర్యల వల్ల మాకు కుటుంబ పోషణ భారంగా మారింది. మాకు ఉపాధి లేకుండా పోయింది. ఈ విషయమై సోమవారం రోజున మేము ఎస్ఐ కి కంప్లీట్ ఇవ్వగా వారు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమంగా జెసిబి డోజర్లతో ఇసుక లోడింగ్ చేస్తున్న వారిని నిలదీసి అడుగగా మా ఇష్టం అధికారం మాది మేము ఇష్టం వచ్చినట్లు చేస్తాం మీదిక్కున్న చోట చెప్పుకోండి అని మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారు.మేము నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో ఖమ్మం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మానేరులోకి వారికి సంబంధించిన నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఎస్ఐ కి అప్పగిస్తే అదే రోజు రాత్రి ఆ ట్రాక్టర్లను వదిలేశాడు.పోలీసులు రాత్రి సమయంలో మీరు ఇక్కడ ఏం చేస్తున్నారు అని మమ్ములను బెదిరించి వెళ్లిపోకపోతే కేసు పెడతామని బెదిరించినారు. మా యొక్క బైక్ ల ప్లగ్గను కాని స్టేబుల్ తీసి పక్కకు పడేశారు. మా కుటుంబ పోషణకు భారానికి కారకులైన వారిపై మా ఉపాధిని దెబ్బతీసిన వ్యక్తులపై మీరు ఇట్టి విషయంలో తగు విచారణ జరిపి మమ్ములను భయభ్రాంతులకు, బెదిరింపులకు గురిచేసిన వారిపై చట్టపరంగా న్యాయవిచారణ జరిపి మమ్ములను మా కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# మోటార్ల లో రాగి తీగలు చోరీ



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో రాగి తీగలు చోరీ కి పాల్పడ్డారు. బాధిత రైతుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలలో మంగళవారం గుర్తు తెలియని దుండగలు రెండు ట్రాన్స్ ఫార్మర్ల ను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరి చేశారు.బాధిత రైతులు స్థానిక పోలీ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రైతులు సమాచారం మేరకు చోరీ జరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ను క్షేత్ర స్థాయిలో నేలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ జీ.రవి పరిశీలించారు. రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. అనుమానితులు ఉంటే తమ సిబ్బంది సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది హనుమంతరావు, ' వెంకటేశ్వర్లు లు ఉన్నారు.

# సూరారం గ్రామంలో షబ్బీర్ మియా మృతికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్





**ఖమ్మం, నేటి శుభోదయ :** సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ గారు సూరారం గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విటల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, బిక్షపతి, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదలకు భరోసా : షబ్బీర్ అలీ



**నిజామాబాద్, నేటి శుభోదయ :** అనారోగ్యం,ప్రమాదాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) గొప్ప అండగా నిలుస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.మంగళవారం నిజామాబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 42 మంది లబ్దిదారులకు రూ.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన వారికి పారదర్శకంగా సహాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి సీఎంఆర్ఎఫ్ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేజింతల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన వైభవం



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ఎమ్మెల్యే గారు ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిల ఆశిక్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ ,మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ మల్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధరెడ్డి మాజీ ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి గ్రామ పెద్దలు గడిలకృష్ణారెడ్డి నారాయణరెడ్డి రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకర్ రెడ్డి వీరేందరరెడ్డి నర్సింలు భాస్కర్ రెడ్డి సంయుద్దీన్ బిక్షపతి గోపాల్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా





**సంగారెడ్డి, నేటి శుభోదయ :** డి.డి.ఎస్.–కె.వి.కె., మెదక్–I, జహీరాబాద్ ఆధ్వర్యంలో సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, నేల ఆరోగ్యం, పంటల నిర్వహణ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డి.డి.ఎస్.–కె.వి.కె., జహీరాబాద్‌కు చెందిన శ్రీ ఈ. స్వామి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ (నేల శాస్త్రం), నేలలోని పోషక స్థితిని అంచనా వేయడానికి నేల పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, సాగు ఖర్చులు తగ్గి పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే, సుస్థిర వ్యవసాయం కోసం జీవామృతం మరియు పంచగవ్య తయారీ విధానం, వాటి వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు.డి.డి.ఎస్.–కె.వి.కె., జహీరాబాద్‌కు చెందిన డా. ఎన్. స్నేహలత, శాస్త్రవేత్త (పంట సంరక్షణ), వరి పంటలో ఆశించే ప్రధాన కీటకాల గురించి వివరించి, పంట ప్రారంభ దశ నుంచే సమగ్ర కీటక నిర్వహణ (IPM) పద్ధతులను అనుసరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదనంగా, వివిధ పంటల్లో వేరుకుళ్లు (రూట్ డిసీజెస్) సమస్యలు, వాటి నివారణకు పంటల మార్పిడి, ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి మరియు వేరు ముంచే (Root Dipping) పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. అలాగే దశపర్ణి కషాయం మరియు పుల్లటి మజ్జిగ వంటి గో ఆధారిత సేంద్రియ ద్రావణాల తయారీ, ఉపయోగాలను వివరించారు.ఐసీఏఆర్–నార్మ్ (ICAR–NAARM) కు చెందిన యంగ్ ప్రొఫెషనల్స్ మరియు అధికారులు శ్రీమతి అనూష మరియు శ్రీమతి లలిత స్థిరమైన వ్యవసాయాభివృద్ధి మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతపై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.శ్రీ రమేష్, వ్యవసాయ అధికారి (AO), సదాశివపేట, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరియు సేంద్రీ య వ్యవసాయం గురించి వవివరించారు. శ్రీమతి సునీత, ఉద్యాన శాఖ అధికారి, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన పథకాలు మరియు రైతులకు అందుబాటులో ఉన్న సహాయాన్ని వివరించారు.మనోహర్ ఏఈఓ ప్రభుత్వ పథకాలు, ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు.సాంకేతిక సమావేశాల అనంతరం మినీ సాయిల్ టెస్ట్ కిట్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నేల ఆరోగ్యాన్ని త్వరిత గతిన అంచనా వేసే విధానాలు మరియు పోషక నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు పర్యావరణ హిత కీటక నివారణ కోసం బ్యూవేరియా (Beauveria) మరియు మెటారైజియం (Metarhizium) జీవ ఉత్పత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్, నేటి శుభోదయ :** ఆసుపత్రులలో పరిశుభ్రమైన వాతావరణం, అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవడం ద్వారా ప్రజలకు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించారు.

**కీలక అంశాలపై ఆరా:**

తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలోని మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, పారిశుధ్య నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు.

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు:**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి. రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రిలో ఎల్లప్పుడూ అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను మెరుగుపరచాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో ఆయుర్వేద మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఎస్.కె. ధర్మరాజ్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అనసూర్య, ఇతర వైద్య అధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ట్రాన్స్ఫార్మర్ లో రాగి తీగలు చోరీ

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో రాగి తీగలు చోరీ కి పాల్పడ్డారు. బాధిత రైతుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలలో మంగళవారం గుర్తు తెలియని దుండగలు రెండు ట్రాన్స్ ఫార్మర్ల ను పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరి చేశారు.బాధిత రైతులు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రైతులు సమాచారం మేరకు చోరీ జరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ను క్షేత్ర స్థాయిలో నేలకొండపల్లి విద్యుత్ సంస్థ ఏఈ జీ.రవి పరిశీలించారు. రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. అనుమానితులు ఉంటే తమ సిబ్బంది సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది హనుమంతరావు, ' వెంకటేశ్వర్లు లు ఉన్నారు.



# మియాపూర్‌లో నూతన బౌండ్రి బైట్స్ డ్రైవ్ - ఇన్ అభిరుచి కిచెన్ ప్రారంభం








**కామేపల్లి, నేటి శుభోదయ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బౌండ్రి బైట్స్ డ్రైవ్–ఇన్ అభిరుచి కిచెన్ ను పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి బౌండ్రి బైట్స్ డ్రైవ్–ఇన్ అభిరుచి కిచెన్ ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో రోజురోజుకూ వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, నూతనంగా ప్రారంభమవుతున్న వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. సంస్థ యజమానులు నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. బౌండ్రి బైట్స్ డ్రైవ్–ఇన్ అభిరుచి కిచెన్నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని, కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంస్థ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించి, వచ్చిన వారికి ఆతిథ్యం అందించారు.

# "SMAT" సిద్ధిపేట మూవీ ఆర్టిస్ట్స్ & టెక్నీషియన్స్ అసోసియేషన్ 2026–2028 ఎన్నికలు

**సిద్ధిపేట, నేటి శుభోదయ :** "SMAT" సిద్ధిపేట మూవీ ఆర్టిస్ట్స్ & టెక్నీషియన్స్ అసోసియేషన్ ఎన్నికలు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కర్రోళ్ల చిరంజీవి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలు గా బండి సుగుణ ఎన్నికవగా, ఉపాధ్యక్షురాలు మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.



నూతన కార్యవర్గం :
అధ్యక్షురాలు: బండి సుగుణ
ఉపాధ్యక్షురాలు: ఉడెం అనిత
ప్రధాన కార్యదర్శి: స్వామి చరణ్
సంయుక్త కార్యదర్శి: నెమలి సుభాష్
సహాయ కార్యదర్శి: మోజేష్
కోశాధికారి: భూమయ్య
సహాయ కోశాధికారి: సింహాద్రి

కార్యవర్గ సభ్యులు (E.C. Members):
కురెళ్ల సంతోష్ కుమార్, రాకేష్ గౌడ్, శ్వేతా రెడ్డి, దీక్ష

ముఖ్య సలహాదారులు (Chief Advisors):



భాస్కర్ రెడ్డి, ఘటం స్వామి, మల్లేష్, కరాటే బాలు, విజయ రాందాస్, మల్లేష్ యాదవ్

సలహాదారులు (Advisors):
మటన్ రాజు, పవన్, లక్ష్మి , రాము, శైలూ గౌడ్, నరేష్
మీడియా ఇన్‌చార్జ్: చరణ్ రాజు (ACR)

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ యూనియన్ సభ్యులు, సీనియర్ ఆర్టిస్టులు టెక్నీషియన్స్ నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగి, అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తంచేశారు

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్..

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం మెద్చల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారనీ, ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం, రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు..ఈ సమావేశానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ విస్తరణ, రాబోయే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య నిరంతరం ఉండి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చింది. తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించింది. ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం సూచించిన కార్యాచరణను రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తూ, ఓబీసీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను పార్టీకి మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.



# ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ మండల అధ్యక్షుడిగా - మహమ్మద్ అజీమ్ పాషా



**కాప్రా, నేటి శుభోదయ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎస్ ఎఫ్) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా మల్లాపూర్ కు చెందిన మహమ్మద్ అజీమ్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఏఐఎస్ఎఫ్ కు ఆకర్షితులై అజీమ్ పాషా అనేక విద్యా రంగ పోరాటాలలో పాల్గొన్నారని, ఈ నేపథ్యంలో లొనే నిన్న జరిగిన మహాసభలో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజీమ్ పాష మాట్లాడుతూ ఉప్పల్ మండలంలో నెలకొన్న విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీకార్యదర్శి : మహేష్ కుమార్ ఉపాధ్యక్షులు కిరణ్, అరవింద్, ఆశ్రఫ్, కిరణ్ సహాయ కార్యదర్శులు : సాజల్, ఇర్ఫాన్, అలీ, భరత్ లతో పాటు కౌన్సిల్ సభ్యులుగా ఉదీప్, బన్నే, సాయి, యోగి, అవినాష్, దీపక్, పవన్, ఆటీఫ్, షోయిబ్ లతో పాటు 20మంది ఎన్నుకున్నారు.


# శేరిలింగంపల్లిలో పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు

**- టిపిసిసి ఇంచార్జీ సంగిశెట్టి జగదీశ్వర్ రావు, చైర్మెన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ ల ఆదేశాలమేరకు నూతన నియామకాలు..**



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** మంగళ వారం రోజు టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి నివాసంలో నూతన నియామకాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ ల నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ, చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం, మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్, చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి.శాంత , ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి.రవి, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి , వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# రిజిస్ట్రేషన్ సేవలు బంద్ ఇబ్బందుల్లో ప్రజలు




**నిజామాబాద్, నేటి శుభోదయ :** సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కోసం తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖ ఈ నెల 26 నుంచి 28 వరకు సేవలు నిలిపివేసింది. సోమవారం నుంచి సేవలు ప్రారంభం కావాల్సి ఉన్నా,సాంకేతిక లోపాల వల్ల వెబ్‌సైట్ ఇంకా పనిచేయడం లేదు.గత 5,6 రోజులుగా రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు సాంకేతిక బృందం పనిచేస్తోందని అధికారులు వెబ్‌సైట్‌లో తెలిపారు.

## ఆత్మీయ వీడుకోలు కర్తవ్యం వైపు సాగింది

**-కే సత్యనారాయణ రెడ్డి పదవి విరమణ**



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఆత్మీయ వీడ్కోలు కర్తవ్యం వైపు సాగిన ఈ ప్రయాణం సంస్థకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం అద్భుతమైన సేవా ప్రస్థానం సరిగ్గా 39 సంవత్సరాల 8 నెలల 14 రోజులు నిష్కలమైన సేవలు ఉద్యోగ నియామకం తేదీ 16–101986.పదవి విరమణ తేదీ 30–06–2026.డిప్యూటీ సూపరిండెంట్ గా ప్రస్తుత హోదా డిప్యూటీ సూపరిండెంట్ ట్రాఫిక్ విభాగం జోనల్ ఎన్ఫోర్స్మెంట్ స్క్వార్డ్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ జేబీఎస్ సికింద్రాబాద్ కే సత్యనారాయణ రెడ్డి ఆర్టీసీ ప్రధాన కార్యాలయం జేబీఎస్ లో సన్మానించిన ప్రముఖ సంఘ సేవకుడు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి విజయలలిత తెలిపారు. అభ్యర్థులు జూలై 1 నుంచి 7 వరకు సంబంధి త కళాశాలల్లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. జూలై 7న డెమో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ధర్మారం, కంజర, పోచంపాడూ, బోధన్, సుద్దపల్లి, నవీపేట, ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ల్లో పోస్టులు భర్తీ చేయనున్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**-ప్రభుత్వ పాఠశాలలో పదవీవిరమణ పొందిన కుంభం యాదగిరి కి ఘన సన్మానం**



**కల్వకుర్తి, నేటి శుభోదయ :** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కోండ మండలం జగబోయిన్ పల్లి గ్రామంలోని మండల ప్రాథమికొన్నంత పాఠశాలలో సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కుంభం యాదగిరి మంగళవారం పదవీవిరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కుంభం యాదగిరి ను శాలువ,పులామాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన కుంభం యాదగిరి ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యబల్ రెడ్డి, ఎం ఈ ఓ రహీం, పి ఆర్ టి యూ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, టి పి యూ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు,ఎస్ టి యూ టి ఎస్ పర్వత్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రావు, సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, రవీందర్,యువకులు మహేష్, మల్లేష్, షరీఫ్,శ్రీను,శేఖర్ చారి,విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో సర్వం కోల్పోయిన 9 కుటుంబాలకు అండగా నిలిచిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్

**చింతూరు, నేటి శుభోదయ :** ప్రకృతి విపత్తు ఒక కుటుంబాన్ని క్షణాల్లో రోడ్డున పడేస్తుంది. అలాంటి ఆపద సమయంలో అందిన చిన్న సహాయం కూడా వారికి కొత్త జీవితంపై ఆశను నింపుతుంది. 2022 వరదల సమయంలో పోలవరం జిల్లా చింతూరు మండలం ముకునూరు గ్రామంలో ఇళ్లు పూర్తిగా మునిగి కూలిపోవడంతో నిరాశ్రయులైన పూజారి భద్రమ్మ, పులి లక్ష్మయ్య, ముర్రం రాజమ్మ, ఆపికొండ దుర్గా, బీరబోయిన వెంకమ్మ, ఆకిశెట్టి బుల్లెమ్మ, పూజారి దుర్గా, మేడి మంగమ్మ, పచ్చిక రాములమ్మ కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ మానవత్వాన్ని చాటుతూ ఇంటి నిర్మాణానికి అవసరమైన రేకులు, పైపులను అందజేశారు.సహాయం అందుకున్న కుటుంబాలు భావోద్వేగానికి లోనై, తమ జీవితంలో అత్యంత క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన రేకులు, పైపులు తిరిగి ఒక సురక్షితమైన గూడు నిర్మించుకునేందుకు ఎంతో ఉపయోగ పడతాయని, తమ బాధను తమ బాధగా భావించి సహాయం చేసిన ఈ




మానవత్వాన్ని జీవితాంతం మరువబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజారి పుల్లయ్య, మాజీ సర్పంచ్ బీరబోయిన సత్యకుమారి, గ్రామ పెద్ద బీరబోయిన కన్నారావు, స్థానిక నాయకులు బి. సత్యనారాయణ, జల్లి మల్లయ్య, కె. దుర్గారావు, బి. మున్నా, ట్రస్ట్ సభ్యులు బాబు, అజీజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెంజర్ల గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేశాల రమేష్

**షాద్నగర్, నేటి శుభోదయ :** కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, అదేవిధంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. మంగళవారం కొత్తూరు మండలం మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో పెంజర్ల గ్రామలో నూతనగా గ్రామకమిటీ వేశారు. గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేశాల రమేష్, ఉపాధ్యక్షుడిగా ఎస్కే నిజుద్దీన్, గౌరవ అధ్యక్షుడిగా మంగలి అనిల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శిగా కుమ్మరి బాలకృష్ణ,సహ కార్యదర్శిగా బ్యాగరి సుమన్,ప్రచార కార్యదర్శిగా డిజె విజయ్ విజయ్, కోశాధికారిగా ఏం నవీన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేశాల రమేష్ మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు.నాకు అవకాశం ఇచ్చినందుకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కి,సర్పంచ్ ఎర్రోళ్ల



జగన్ కి, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డికి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రమేష్, మామిడి ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహిళలు అభద్రతా భావాన్ని వీడాలి : ఎస్ఐ లతాశ్రీ

**చింతూరు, నేటి శుభోదయ :** మహిళలు అభద్రతా భావాన్ని వీడాలని చింతూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సుల నిర్వహణలో భాగంగా చింతూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు మహిళల భద్రత గూర్చి, చట్టాల గురించి అవగాహన కల్పించారు. అలాగే బాల్యవివాహాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. బాలిలకు 18 బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహాలు జరపాలని సూచించారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు గూర్చి, మొబైల్లో మహిళలను ట్రాపింగ్ చేయడం గూర్చి అవగాహన కల్పించారు. మహిళలను ఎవరైనా వేధిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం మరువరాదని పేర్కొన్నారు. .112, తదితర నెంబర్లు కు ఫోన్ చేసి తెలపాలని అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు చేస్తే ఫోక్సో చట్టం ద్వారా శిక్షింపబడతారని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు చేశామంటూ తమకు పైకం చెల్లించాలని కోరుతూ వాట్సాప్ లో కాల్స్ వస్తుంటాయని వాటిని ఎవరు లెక్క చేయవద్దని, అలా చేస్తే ఎకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని మాయమవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కాల్స్ వస్తే తమకు తెలియజేయాలని కోరారు. మైనర్ బాలురు, బాలికలు లైసెన్సులేకుండా



వాహనాలు నడిపితే వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు. మహిళలు చిన్న చిన్న సంఘటనలకు ఆవేశపడిపోయి, మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ విధంగా చేసుకోవడం వల్ల పిల్లలు అనాధలవుతారని , తల్లిదండ్రులకు,చేసుకున్న భర్త వేదనకు గురవుతారని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకోవటం మంచిది కాదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ చదువు కొని ఉండాలని, మహిళ విద్యాభివృద్ధి సాధించినప్పుడే, ఆ కుటుంబంలోని పిల్లలు విద్యాభివృద్ధి సాధిస్తారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్మికులకు పనిభారం తగ్గించాలి

**పనిభారం పెంచే నావచేతన యాప్ ను రద్దుచేయాలి : సీఐటీయూ**

**చింతూరు, నేటి శుభోదయ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ )అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుకు చింతూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి కార్మికులు నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ మండల కన్వీనర్ పొడియం లక్ష్మణ్ గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన నేటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదని అన్నారు . 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గాడ్యూటీ అమలు చేయాలని. ఇచ్చిన తీర్పులు అమలు చేయలేదని . రాష్ట్రంలో 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. 42 రోజులు సమ్మె సందర్భంగా 2024 జులై నెలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని మీనిట్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దానికి అమలు చేయడం లేదని . కొత్తగా తెచ్చిన నవచేతన యాప్ వలన అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు . నేపథ్యంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ జులై 10 నా అఖిలభారత కొక్కెల దినం సందర్భంగా పోలవరం (రంపచోడవరం )జిల్లా కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు సెంటర్లు మూసివేసి మండలంలో ఉన్నటువంటి అందరు కార్మికులు పాల్గొనాలని ఉన్నారు.



అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు . పెన్షన్. పిఎఫ్. ఈఎస్ఐ. వంటి సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా అప్ గ్రేట్ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ కి 5 సంవత్సరాల సీనియార్టీని రద్దు చేయాలన్నారు . సంక్షేమ పథకాలు అమలు చేయాలని ★పని భారం పెంచే నవచేతన యాప్ ను రద్దు చేయాలని,పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు.ఈ సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని సూపర్వైజర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వాసుదేవ రావు సేవలు అభినందనీయం : ఆకుల గాంధీ

**ఖమ్మం, నేటి శుభోదయ :** "వైద్యో నారాయణ హరి",ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే డాక్టర్ దైవంతో సమానమని,ఈ నానుడికి,విశేషణంనకు టీ.వాసుదేవరావు "సరైనోడు"అని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ వ్యాఖ్యానించారు. వైద్యారోగ్య రంగంలో వాసుదేవరావు 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్న సందర్భం గా ఆయన సేవల్ని గాంధీ కొనియాడారు. డాక్టర్ వాసుదేవ రావు ఖమ్మంలో 1987లో డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని నెలకొల్పారని,మెడినోవా సహ వ్యవస్థాపకులుగా 1995 నుంచి 2008 వరకు తన సేవలందించారని, ఏస్.ఏస్.రక్తనిధి ఏర్పాటు,దాని నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా పని చేశారని, క్యూర్ ఎమర్జెన్సీ ఆస్పత్రి,శ్రీదివ్యా డయాగ్నోస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ గా వాసుదేవరావు సేవలను గాంధీ ప్రస్తుతించారు. అలాగే, మమతా వైద్య కళాశాల పెథోలజీ విభాగాధిపతిగా, శ్రీసత్యసాయి సేవా సంస్థ వైద్య విభాగం ఇంఛార్జిగా, డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ గా వాసుదేవరావు అందిస్తున్న వైద్య సేవలను గాంధీ వివరించారు. వైద్య విద్యా బోధన,శిక్షణ, విజ్ఞాన సముపార్జనకు, ప్రజారోగ్య రంగానికి వాసుదేవరావు చేసిన, చేస్తున్న విశేష సేవలు ఆకుల గాంధీ పొగిడారు. ఈ విధంగా ఆయన మరిన్ని సేవలందిస్తూ పెద్దల ఆశీస్సులు, అన్ని వర్గాల ప్రజల గౌరవాభిమానాలు పొందాలని, ఆయురారోగ్యాలతో నిండూనూరేళ్లు జీవించాలని గాంధీ అభిలషించారు.




## జిల్లా వైద్యాధికారిణిగా డాక్టర్ పవిత్ర బాధ్యతలు స్వీకరణ

**మంథని / పెద్దపల్లి, నేటి శుభోదయ :** పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పవిత్ర మంగళవారం పదవి బాధ్యతల స్వీకరణ. డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నేడు ఉద్యోగ విరమణ చేయు సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిరిసిల్ల నుండి విచ్చేసిన డాక్టర్ పవిత్ర నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం పెద్దపల్లి లో పదవీ బాధ్యతలు మాజీ డిఎంహెచ్వో నుండి స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ.... జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను గతంలో పూర్తి చేసినట్లు ఇప్పుడు కూడా అందరీ సహకారంతో పూర్తి చేస్తామని తెలిపినారు. ప్రజలు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించుకొని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా సేవలు పొందాలని కోరినారు.



## 34 సంవత్సరాల సేవ అనంతరం ఘనంగా పదవీ విరమణ – మొయినుద్దీన్ గారికి ఘన సన్మానం

**నిజామాబాద్ రూరల్ , నేటి శుభోదయ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యావనందిలో ఆఫీసు సబార్డినేట్‌గా 34 సంవత్సరాల పాటు సేవలందించి అందరి మన్ననలు పొందిన మొయినుద్దీన్ గారి పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం భావోద్వేగ వాతావరణంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో గజిటెడ్ మాస్టర్ పొన్నాల తిరుపతి, గ్రామ సర్పంచ్ మామిడికింది దీపా నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి రాధా, గడ్కోల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీకాంత్, ఇన్చార్జి హెడ్‌మాస్టర్ శ్రీమతి పాల సుజాత, వి.డి.సి సభ్యులు గంగాధర్, కాంప్లెక్స్ సెక్రటరీ మాలవత్ రవీందర్, బాలయ్యతో పాటు ఉపాధ్యాయులు దయాసింగ్, గోపి, రాజ్పాల్, శారద, సిద్దు మరియు పలువురు బంధుమిత్రులు పాల్గొన్నారు.మొయినుద్దీన్ గారి సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయులు మరియు అతిథులు ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.



## వద్దిరాజు సమక్షంలో గంగుల సౌరవ్ పుట్టినరోజు వేడుకలు





**ఖమ్మం, నేటి శుభోదయ :** రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మనవడు గంగుల సౌరవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిగాయి. సోమవారం జమ్ము కాశ్మీర్ రాజధాని శ్రీనగర్, ఢిల్లీ లోని ఎంపీ నివాసంలో ఆనందోత్సాహాల నడుమ వేడుకలు నిర్వహించారు. తాత, అమ్మమ్మ వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి , అమ్మ డాక్టర్ గంగుల గంగా భవాని, అమ్మమ్మ వద్దిరాజు లక్ష్మి , సోదరుడు గంగుల సనవ్ లు చిన్నారి సౌరవ్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వచనాలు అందించారు.

## కొత్తూరు చెరువుల్లో కలుషితమైన నీటితో భారీగా చనిపోయిన చేపలు

- **అధికారులకు వినతి పత్రం అందజేసిన మత్స్యకారులూ**
- **పరిశ్రమల కాలుష్యంపై మత్స్యకారుల ఆగ్రహం**
  **: ఎంఆర్ఓ, ఆర్డీవోలకు వినతిపత్రాలు**
- **కొత్తూరు చెరువుల రక్షణకు డీమార్కేషన్ చేపట్టాలి**
- **నిరోధక చర్యలకోసం అధికారులకు విన్నపం**



**షాద్నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు పరిధిలోని చెరువుల్లో పరిశ్రమల వల్ల కలుషిత నీరు చేరడం కారణంగా చేపలు చనిపోవడం మరియు మత్స్యకార రైతులకు భారీ నష్టం కలిగిన నేపథ్యంలో, కొత్తూరు ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఆర్ఓ, ఆర్డీవో , ఇరిగేషన్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసి, చెరువుల్లో కలుషిత నీరు విడుదల చేస్తున్న కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, చెరువుల నీటి నాణ్యతపై తక్షణ పరిశీలన చేపట్టాలని, కాలుష్యానికి కారణమైన పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మరియు బాధిత మత్స్యకార రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, చెరువు పరిధి మరియు సంబంధిత భూభాగాన్ని అధికారికంగా డీమార్కేషన్ చేసి సరిహద్దులు స్పష్టంగా గుర్తించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, చెరువుల్లోకి కాలుష్య జలాలు చేరకుండా నిరోధక చర్యలు అమలు చేయాలని కూడా వారు కోరారు.చెరువుల్లో కలుషిత నీటి వల్ల చేపల మరణాలు కొనసాగుతున్నాయని, ఇది మత్స్యకారుల జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. అందువల్ల సంబంధిత శాఖలు వెంటనే పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన మత్స్యకార రైతులకు పరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మత్స్యకార సంఘం అధ్యక్షుడు మాసూల అంజయ్య,ఉపాధ్యక్షుడు ఇప్పల్ల రమేష్, ఇప్పల్ల గిరి కార్యదర్శి , ఇప్పల్ల సురేష్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ బోర్డు సభ్యుడు, మసులా రామకృష్ణ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు, వీరమోని శివకుమార్ కొత్తూరు ముదిరాజ్ సంఘం టౌన్ అధ్యక్షుడు, ఇప్పల్ల వెంకటేష్ కొత్తూరు ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు




## నిర్దవెల్లి 127 సర్వే భూ సమస్య పరిష్కారానికి ఎమ్మార్వోకు వినతిపత్రం



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నంబర్ 127కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు మంగళవారం కేశంపేట ఎమ్మార్వో రాజేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నంబర్ 127లో రెవెన్యూ రికార్డుల్లో నమోదైన విస్తీర్ణంతో పోలిస్తే సుమారు 34 ఎకరాల అదనపు భూమి ఉన్నట్లు గుర్తించబడిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో నమోదైన డిజిటల్ భూ పాస్‌బుక్‌ల ఆధారంగా, ప్రస్తుతం కబ్జాలో లేని కొంతమంది పట్టాదారుల పేర్లతో ఇతరులకు భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితి వల్ల నిజమైన భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత భూములకు సంబంధించి పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, పంచనామా పూర్తి చేసిన తర్వాత మాత్రమే రిజిస్ట్రేషన్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి స్పందిస్తూ, భూ రికార్డులు, సర్వే నివేదికలు, పంచనామా ఆధారంగా అన్ని అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్, చెన్నయ్య, రిజ్వానా బేగం, మంజులతో పాటు రైతులు జబ్బర్ ఖాన్, ముత్యాలు, మల్లేష్, ఖాజా పాషా, వాజీద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ బ్రిడ్జి 25 రోజులు మూసివేత

**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** ఇందల్వాయి మండల పరిధిలోని లింగాపూర్ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టనున్నట్లు సివిల్ కాంట్రాక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మతు పనుల నిమిత్తం గురువారం, జులై 2వ తేదీ నుండి రాబోయే 25 రోజుల పాటు ఈ బ్రిడ్జిని పూర్తిగా మూసివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.బ్రిడ్జి మూసివేత కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ఇందల్వాయి నుండి ధర్పల్లి వైపు వెళ్లే వాహనదారులు రాంపూర్ లోలం, ఎల్లారెడ్డిపల్లి మీదుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.ప్రయాణికులందరూ ఈ విషయాన్ని గమనించి, మరమ్మతు పనులకు సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## మల్లాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీకి కొత్త నాయకత్వం



**షాద్ నగర్, నేటి శుభోదయ :** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి, వర్కింగ్ అధ్యక్షుడిగా చిర్రా రమేశ్, ఉపాధ్యక్షుడిగా మామిడి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చీర్ర ప్రశాంత్, కార్యదర్శిగా బాల్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా బుచ్చి రెడ్డి,ప్రచార కార్యదర్శిగా రమేశ్,కోశాధికారిగా కిషోర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో నూతన కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారునూతనంగా ఎన్నికైన నాయకులు పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, నేటి శుభోదయ**

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేటకు చెందిన మామిండ్ల శ్రీనివాస్–శైలజ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన వాసగౌని గణేష్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్న దానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.




## నాగభూషణం, లక్ష్మీ సేవలు మరువలేనివి

### - టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయంలో సబార్డినేటర్ గా విధులు నిర్వహించి నా లక్ష్మీ, సర్వే ల్యాండ్ రికార్డు విభాగం నందు విధులు నిర్వహించిన కత్తుల నాగభూషణ్ ల ఇరువురి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్, లక్ష్మి , నాగభూషణం గార్లు ఇద్దరు గత 26 సంవత్సరాలుగా ప్రభుత్వ విధులు నిర్వహించి సేవలు అందించిన వారి సేవలు మరువలేనివి కొనియాడారు.ఉద్యోగస్తులకు పదవి విరమణ సహజమని తెలిపారు. వీరిరువురు అధికారులకు, తోటి ఉద్యోగస్తులకు మన్నలను పొందారని కొనియాడారు .వీరిరువురు శేషాజీవితం ఆయురారోగ్యలతోటి, సుఖసంతోషాలతోటి ,కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఇరువురికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంతరెడ్డి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు ,తాసిల్దారులు రాజేశ్వరరావు, నాగమణి ,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్, టిఎన్జీవో ట్రెజరర్ ఆనంద్ సింగ్ , డీటి అవినాష్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ క్రమశిక్షణ అంకితభావంతో చేసిన సేవలు ఆదర్శనీయం

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, నేటి శుభోదయ :** ప్రభుత్వ సేవలో ఎన్నో సంవత్సరాల పాటు నిజాయితీ క్రమశిక్షణ అంకితభావంతో విధులు నిర్వహించిన ఉద్యోగుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు పదవీ విరమణ చేసిన కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ కి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు తమ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఉద్యోగులు అందరికీ స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారుపదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టే సందర్భమని పేర్కొన్నారు ఉద్యోగు లు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ మంచి ఆరోగ్యం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్ జీవితం ఆరోగ్యంగా ఆనందంగా ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారుమున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా కొత్తూరు మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేశాం టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన నాయకులకు అధికారులకు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్, జయమ్మ జనార్దన్ చారి, వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, కర్ణ శ్రీ సుదర్శన్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,సీఐ నర్సయ్య, వైద్యాధికారి దీప్తి,సర్పంచులు కొమ్ము కృష్ణ,అశోక్, మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు మున్సిపాలిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**మంథని, నేటి శుభోదయ :** మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్ లు కౌన్సిల్ సమావేశాన్ని మంగళ వారం నిర్వహించారు.ఈ సమావేశం లో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలను పాలకవర్గ సభ్యులతో చర్చించి ఎక్కభిప్రాయంతో ఆమోదం తెలిపారు. పురపాలక సంఘము పరిధిలో వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై నిలిచిన నీరు యూ జీ డి చాంబర్ లోనికి వెళ్ళుటకు హోల్స్ వేపించుట చెడిపోయిన చాంబర్ లకు మరమ్మతులు.వాటర్ ట్యాంకుల నిచ్చెనలు చెడిపోయిన వాటికీ మరమ్మత్తులు. పురపాలక సంఘము పరిధిలోని తాత్కాలిక కూరగాయల మార్కెట్ వద్ద కల్వర్ట్ కూలి పోయి నందున కల్వర్టుకు మరమ్మత్తులు చేపించడం. పురపాలక సంఘము పరిధిలోని 9వ వార్డులో 1, 13వ వార్డులో గల 2 ట్రాన్స్ ఫార్మర్స్ ను ప్రస్తుతము ఉన్న ప్రదేశము నుండి వేరే ప్రదేశమునకు తరలించుటం. వివిధ వార్డులలో ఉన్న 13 కరెంట్ పోల్స్ అనువైన ప్రదేశం కు తరలించుటం వివిధ రకాల పలు అభివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గం సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక



నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి , యెల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో కార్మికుల సేవలు అమూల్యమైనవి

### -సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పరిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు. పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులైన కొబ్బరి నూనె, సబ్బులు, పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...ప్రతిరోజు తెల్లవారుజామునే గ్రామ విధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పరిశుద్ధ కార్మికులు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు. వారి శ్రమ వల్లే గ్రామం శుభ్రంగా ఉండగలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్, నాయిని లక్ష్మీకాంత్ గౌడ్, తిరుమలి రవి



గౌడ్, తోట మల్లేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సిరికొండ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలు ( ఇన్స్పెక్షన్ ) చేసిన పోలీస్ కమీషనర్

**నిజామాబాద్, నేటి శుభోదయ :** మంగళవారం నాడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిరికొండ పోలీస్ స్టేషన్ను గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ. పి. ఎస్., గారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్కు చేరుకున్న కమిషనర్ గారికి పోలీస్ అధికారులు , సిబ్బంది గౌరవ వందనం అందించగా , ఆయన వందనాన్ని స్వీకరించి అనంతరం , మొక్క నాటడం జరిగింది తదుపరి స్టేషన్లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.మొదటగా స్టేషన్లో సిబ్బందికి అందుబాటులో ఉన్న కిట్ ఆర్టికల్స్ , భద్రతా పరికరాలు , ఆయుధాల నిర్వహణ , రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, ఫిర్యాదుల నమోదు విధానం , ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి , వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన కమిషనర్ గారు , కేసుల నమోదు , పెండింగ్ కేసుల దర్యాప్తు , బీట్ డ్యూటీ వ్యవస్థ , రౌడీషీటర్లు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్టేషన్లో అమలవుతున్న "5 ఎస్ విధానం" అమలు తీరును సమీక్షించి , ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల డిజిటల్ నిర్వహణ , సిబ్బంది హాజరు , డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా పోలీస్ కమిషనర్ గారు ఆరా తీశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో , పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గల విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు



కృషి చేసి , అట్టి ప్రాంతాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.సిరికొండ పోలీస్ స్టేషన్ సరిహద్దులో ఉన్నటువంటి జగిత్యాల , సిరిసిల్ల , కామారెడ్డి ప్రధాన రహదారులపై నిఘా పటిష్టపరిచాలని అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి , చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.డ్రగ్స్ నియంత్రణ కోసము యువతను ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని మరియు అన్ని గ్రామాలలో డ్రగ్స్ వాడకం నిషేధము అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24X7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో నిజామాబాదు ఎ.సి.పి శ్రీ బి. ప్రకాష్ యాదవ్ , ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి.బిక్షపతి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ బి. అంజయ్య , సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జె. రామకృష్ణ, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిన్న సోమన్న పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహణ







**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా దీర్ఘకాలం సేవలందించిన చిన్న సోమన్న పదవీ విరమణ సందర్భంగా ఘనంగా అభినందన సభ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. గీతాలక్ష్మీ పట్నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో గౌరవప్రదంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకుడు, శాసన మండలి సభ్యుడు కోదండరాం, కవి గాయకుడు మరియు శాసన మండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్ హాజరై చిన్న సోమన్న సేవలను కొనియాడారు.కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి వికారాబాద్ నేలపై ప్రాణం పోసిన ప్రముఖుల్లో చిన్న సోమన్న ఒకరని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఆయన చూపిన నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు.దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓర్పు, సహనం, సేవాభావం కలగలిసిన వ్యక్తిత్వం చిన్న సోమన్నదని కొనియాడారు. విద్యా రంగంలో ఆయన చేసిన కృషి ఎన్నో తరాలకు ఆదర్శమని అన్నారు.ప్రిన్సిపాల్ గీతాలక్ష్మీ పట్నాయక్ మాట్లాడుతూ చిన్న సోమన్న సేవలు కళాశాలకు మాత్రమే కాకుండా రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి ఎంతో విలువైనవని తెలిపారు. ఉత్తమ అధ్యాపకుడిగా ఆయన సంపాదించిన గౌరవం అందరికీ ఆదర్శమని చెప్పారు.మున్సిపల్ ఉపాధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనంత పద్మనాభ కళాశాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన నాటి నుంచి కళాశాల అభివృద్ధికే కృషి చేసిన వ్యక్తి చిన్న సోమన్న అని గుర్తుచేశారు.ఈ సందర్భంగా మాజీ వెనుకబడిన వర్గాల కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, ఆర్థిక సంఘం సభ్యుడు రంగరాజన్, ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఇటిక్యాల పురుషోత్తం, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చిన్న సోమన్న విద్యా, సామాజిక రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని సభలో పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సమీక్ష



**నిజామాబాద్ జిల్లా, నేటి శుభోదయ :** గుత్పా లిఫ్ట్(మునిపల్లి లిఫ్ట్) ఇరిగేషన్ పథకం ద్వార జక్రాన్ పల్లి మండలంలోని ఏడు గ్రామాల రైతులకు సాగునీరు అందనుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారుల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకొని..పథకం పనులు 10 రోజుల్లోగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు సాగునీరు అందించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.విధుల్లో ఎక్కడకూడా నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని పేర్కొన్నారు.కాగా ఈ పథకం ద్వార మండలంలోని మునిపల్లి,లక్ష్మాపూర్,నారాయణపేట,నల్లగుట్ట తండా,జక్రాన్ పల్లి,అర్గుల్,జక్రాన్ పల్లి తండా గ్రామాలకు సాగునీరు అందనుంది.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ మిర్జా నజీర్ హుస్సేన్,ఈఈ నరేందర్,డిఈఈ లు ప్రేమ్ కుమార్,రవి కుమార్,కృష్ణమూర్తి,మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి తదితరులు పాల్గొన్నారూ.

# ప్రజల గొంతు ముగపోయింది పాట బ్రతకాలి

**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ ప్రజా కళాకారుడు అమరుడు సాయిచంద్ వర్ధంతి సభ మంగళవారం అమరవీరుల స్తూపం వద్ద జరిగింది. ఈ వర్ధంతి సభ కు ప్రజా కళాకారుడు పాగి వెంకన్న అధ్యకత వహించారు. ముఖ్య అతిథిగా అడ్వకేట్ జేఏసీ జిల్లా కన్వీనర్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను సాయిగొంతుతో చైతన్యం చేశాడని, ఉద్యమానికి లక్షలాది మంది ప్రజలను పోరాట స్ఫూర్తిని నింపాడని చెప్పారు. మన ఇండియాలో కోస్తే బీసీ ఎస్సీ ఎస్టీ అనబడే బహుజన కులాల్లో ఉన్న ఆవేదన నుంచి తన కుటుంబాలు ఎవరైతే ఈ సమాజం కోసం నువ్వు నిండు సభలో సభను స్వీకరించిన నీ వైపు తిప్పుకున్నా సాయన్నా రాసిన పాటలు మేము కళాకారులం ప్రజా కళాకారులు కలయే మా జీవితం కలలకు మేమంకితం మా జీవన సూత్రంగా బ్రతుకుతం మేము మా కలలు జీవితాంతం బ్రతికుంటయని కలలు నమ్ముకున్న సాయన్నకు పాటతో కన్నీటి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు కత్తి నెహ్రూ, పూలే ఐడియాలజీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్, బహుజన నాయకులు కామేశ్వరరావు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తెలంగాణ శ్రీను, శేషు, పాగ యోనా, ఉద్యమ గాయకులు పమ్మి రవి బొమ్మెర ముత్యం, వెంగళ సుధా కుమారి, మేడ ముత్తయ్య, ప్రజా కళాకారులు దాసరి రాము, విడియాల లక్ష్మణ్, మిమిక్రీ భద్ర నకిరికంటి వెంకటేశ్వర్లు ప్రజా ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు ప్రజలందరూ పాల్గొని పాటతో కన్నీటి నివాళులు సాయి చందుకు అర్పించారు.



# వన్ టైమ్ సెటిల్ మెంట్ కు రెండు రోజులే గడువు దరఖాస్తు చేసుకోండి

## - ఐటీడీఏ పిఓ. శుభం నొక్వాల్

**చింతూరు, నేటి శుభోదయ :** చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం మండలాల గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు (పిడిఎఫ్ ) ఆప్షన్ మార్పునకు చివరి రెండు రోజుల అవకాశం కల్పించారు.పోలవరం ప్రాజెక్టు పునరావాసం, పునరస్థాపన (ఆర్ అండ్ ఆర్ ) కార్యక్రమం కింద చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం మండలాల అర్హులైన గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు (పిడిఎఫ్) ప్రస్తుతం ఎంపిక చేసిన ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 నుండి ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్ – ఒకేసారి నగదు పరిహారం) కు మార్పు చేసుకునేందుకు బుధవారం, గురువారం మాత్రమే చివరి రెండు రోజుల అవకాశం కల్పించారు .ఇప్పటికే ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 ఎంచుకున్న అర్హులైన గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్ – ఒకేసారి నగదు పరిహారం)ను ఎంచుకోవాలనుకుంటే, తమ సవరించిన ఆప్షన్ ఫారాన్ని సంబంధిత ఆర్ అండ్ ఆర్ అధికారికి స్వయంగా సమర్పించాలన్నారు .లబ్ధిదారుల సౌకర్యార్థం ఐటీడీఏ, చింతూరులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. అవసరమైన పత్రాలతో హెల్ప్ డెస్క్‌కు హాజరై తమ ఆప్షన్ మార్పు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చనని పేర్కొన్నారు. ఈ అవకాశం కేవలం ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 నుండి ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్) కు మార్పు చేసుకోవడానికి మాత్రమే వర్తిస్తుంది. ఇతర ఏ విధమైన ఆప్షన్ మార్పులను పరిగణనలోకి తీసుకోబడవని పేర్కొన్నారు .సవరించిన ఆప్షన్ ఫారాలు గురువారం సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడతాయన్నారు . ఆ తర్వాత అందిన ఏ దరఖాస్తు గానీ, ఆప్షన్ మార్పు అభ్యర్థన గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబడదన్నారు .కావున, అర్హులైన గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలందరూ ఈ చివరి రెండు రోజుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గురువారం సాయంత్రం 6:00 గంటల లోపు తమ సవరించిన ఆప్షన్ ఫారాలను సంబంధిత ఆర్ అండ్ ఆర్ అధికారికి లేదా ఐటీడీఏ, చింతూరులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద స్వయంగా సమర్పించవలసిందిగా కోరారు.




# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళ

## - నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్న ఎక్సైజ్ అధికారులు



**ముత్తారం, నేటి శుభోదయ :** ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీలత బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎక్సైజ్ శాఖ రూ.20 వేల జరిమానా విధించింది. గతంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి విక్రయించిన కేసులో ఆమెను రూ.1 లక్ష పూచీకత్తుతో ఏడాది పాటు బైండోవర్ చేసిన అధికారులు,ఈ నెల 20న మరోసారి నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడటంతో కేసు నమోదు చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో మంగళవారం రూ.20 వేల జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.మండలంలో నాటు సారాయి తయారీ,విక్రయం,రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ కుమార్ హెచ్చరించారు.నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉంటే 8712658820 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని,ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో రాకేష్ కుమార్,ఎస్‌ఐ సాయికుమార్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నిక

## -పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వరికుప్పల సుధాకర్






**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరొకసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పని చేస్తానని ఎన్నికైన టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ అబ్సర్వర్ గా వరికుప్పల సుధాకర్తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్మెంట్ విభాగము, అన్ని జిల్లాల కు గాను డిస్ట్రిక్ట్ ఒబ్సర్వర్స్ లను నియమించిన సందర్భములో..కాంగ్రెస్ పార్టీ కి నేను చేసిన సేవలను గుర్తించి నన్ను యాదాద్రి భువనగిరి జిల్లా అబ్సర్వర్ గా నియమించినందుకు గాను మా అభిమాన నాయకులు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాతః ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడికి షాద్ నగర్ ఎమ్మెల్యే టీపీసిసి ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కి, టీపీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ కన్వీనర్ శ్రీ కేతూరి వెంకటేష్ కి,జూలూరి ధనలక్ష్మి కి పార్టీ పెద్దలకు అందరికి నాయొక్క హృదయపూర్వక ధన్యవాదములు & కృతజ్ఞతలునాకు అప్పచెప్పినటువంటి ఈయొక్క గురుతరా బాధ్యతను నేను భాద్యతయుతంగా పనిచేసుకుంటూ కాంగ్రెస్ పార్టీలో బి. సి ల ఐక్యత మరియు బిసి ల అభ్యున్నతికి తొడ్పాటు నందిస్తానని తెలియచేస్తూ కాంగ్రెస్ పార్టీ తోనే బి.సి లకు అదే విధంగా అన్ని వర్గాల ప్రజకు న్యాయము జరుగుతుంది.ఇందిరమ్మా రాజ్యం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డీ సారాధ్యములో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కార్యకర్తలు నాయకులము అందరము చొరవ తీసుకోవలని సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా చూడాలి అని తెలియచేస్తూ వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చే విధంగా అందరము సంఘాటితము కావాలని దేశములో మోసపూరిత బీజేపీ ని అంతమొందించి రాహుల్ గాంధీ గారిని ప్రధాని గా అవ్వడానికి అందరూ కష్టపడాలి అని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొనాలి : అగ్గనూర్ బసవేశ్వర్



**షాద్ నగర్, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఓటరు పరిశీలించుకోవాలని సూచించారు.గ్రామాలు, వార్డులు, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ సురేష్, పరమేశ్వర్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపి సమావేశానికి హాజరైన డాక్టర్ జి వి



**ఖమ్మం, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పిలుపు మేరకు రాక్ ఎంక్లేవ్, ఔషాపూర్, ఘట్కేసర్, నిర్వహించిన పార్టీ ఉన్నత స్థాయి సమావేశానికి బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు(డాక్టర్ జి వి ) హాజరయ్యారుఈ ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాలను తెలియ జేశారు. పార్టీ బలోపేతానికి రాబోయే రోజుల్లో పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్టం చేయడం, శ్రేణులను కార్యోన్ముఖులను చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజాక్షేత్రంలోకి విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించారు.

## నాగులవంచ రైతు వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం

**- పాల్గొన్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు**

**ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ :** చింతకాని మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, చింతకాని మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించి, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని అనుసరించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, చింతకాని మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌రావుకు శాలువాతో సన్మానం చేసిన టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు




**మంథని / సుల్తానాబాద్, నేటి శుభోదయ :** సుల్తానాబాద్ పట్టణంలోని పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలురలో ఇటీవలే ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్‌రావును తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకుడు దార మధు శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యా అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి సూర్య ప్రకాష్‌రావు అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమాచార్య, పేరెంట్ బందెల రాజశేఖర్ తదితరులు పాల్గొని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అకాడమీక్ ప్రారంబామైన నంది వనపర్తి ఎస్సీ హాస్టల్ లో అందని టెస్ట్ బుక్స్

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి ఎస్సీ హాస్టల్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలానా చేయడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ ఈ హాస్టల్ 100 మంది విద్యార్థుల కేపాసిటి వుంది ఇప్పటికి 95 మంది విద్యార్తులు వున్నారు ఇంకా జైన్ కావడానికి వస్తున్నారు విద్యా అనేది పేద విద్యార్థులకు శాపంగా మారింది ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు పీజులు కట్టలేక ప్రభుత్వ హాస్టల్ ల్లో జైన్ చేస్తున్నారు అకాడమీక్ ప్రారంబ మైన ఇప్పటికి నోట్ బుక్స్ టెస్ట్ బుక్స్ లు డ్రస్సులు షులు బ్యాగులు ఇవ్వలేదు భోజనానికి సంబందించి నాణ్యత లేని సన్న బియ్యం సప్లై చేస్తున్నారు బాత్ రూములు లెట్రిన్స్ లకు డోర్లు పగిలి పోయినవి పండ్స్ లేఖ రిపేర్ చేయలేని పరిస్థితి వుంది వాటర్ సరిపోవడం లేదు హాస్టల్ ల్లో బెడ్స్ లు వేయాలి కింద పడుకుంటున్నాము అని విద్యార్థులు చెప్పు తున్నారు విద్యార్థులకు అట వస్తువులు వాలీబాల్ క్రికెట్ క్యారం బొడ్ లు వెంటనే ఇవ్వాలి పందుల బెడద చాలా వుంది విద్యార్థులకు రోగాలు వచ్చే పరిస్థితి వుంది .నైట్ వాచి మేన్ వున్నాడు ఉదయం వాచి మేన్ లేరు విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలి ఈ కార్యక్రమం లో వార్డన్ దశరథ సిపిఎం సీనియర్ నాయకులు ఎం జంగయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక-పులి అనిల్**





**వరంగల్ ప్రతినిధి జూన్ 30 (నేటి శుభోదయ):** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తూ, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక-పులి అనిల్ అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో రైతు వేదిక నందు మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయూబ్ లు రైతులతో కలిసి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ల్యాప్‌టాప్ ద్వారా బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ ప్రియాంక మాట్లాడుతూ..రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, సంబంధిత అధికా పాల్గొన్నారు

## పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం తగదు

- **ఎండబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు**
- **డిజిపి సి.వి.ఆనంద్ ఐపీఎస్ కు వినతి పత్రం ఇచ్చిన రమేష్ బాబు**




**ఖమ్మం, నేటి శుభోదయ :** పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం తగదు దానివల్ల సామాన్యులకు న్యాయం (జరగడం)అందడం లేదని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎండబ్ల్యూజెఎఫ్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు అన్నారు. హైదరాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ లోని డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ ఐపీఎస్ ని మంగళవారం స్టూడియో 18 న్యూస్ ఛానల్ సిఈఓ మరియు మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎండబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజ్యాంగానికి లోబడి పోలీస్ వ్యవస్థ రాజకీయ జోక్యం లేకుండా స్వతంత్రంగా పనిచేసేలా చూడాలని డిజిపిని కోరారు

**పోలీసు శాఖలో నియామకాలు చేపట్టండి**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోని 29 రాష్ట్రాల పోలీసుల కంటే అద్భుతమైన ప్రతిభ ఉన్న శాఖ అని కొంతమంది పోలీసులు రాజకీయ నాయకుల మెప్పు పొందడం కోసం అలాగే వారి వారి పదోన్నతులు అనుభవించడం కోసం ఆయా రాజకీయ నాయకులు చెప్పినట్టు వింటూ నిజమైన బాధితులకు న్యాయం చేయకుండా నాయకులు చెప్పిన వారికి అండగా నిలుస్తూ ఎంతో గొప్పదైన తెలంగాణ పోలీస్ వ్యవస్థకు మచ్చ తెస్తున్నారని పేర్కొన్నారు.దీనికి ఉదాహరణలుగా గత ప్రభుత్వంలో వరంగల్ లో జరిగిన ఘటన ప్రత్యక్ష సాక్ష్యమని అంతేకాకుండా ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ఎంతో స్వేచ్ఛగా పనిచేయవలసిన పోలీస్ శాఖలో కొంతమంది రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడం వల్ల ప్రజలలో కొంత అసంతృప్తి ఉందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో బదిలీలు జరిగేటప్పుడు స్థానిక మంత్రులు మరియు ఎమ్మెల్యేలు తమకు వచ్చిన వారిని వారి పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లోకి రప్పించి వారిని నాయకుల చెప్పు చేతుల్లో ఉంచుకుంటూ వారు చెప్పిన వారికి న్యాయం జరిగేలా చూస్తున్నారని దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం అందడం లేదని డీజీపీతో విన్నవించారు.పోలీసు ఉద్యోగ నియామకాల్లో కూడా నిజమైన అర్హులకే ఉద్యోగాలు ఇవ్వాలని అందులోనూ ఎటువంటి రాజకీయ జోక్యానికి తావు లేకుండ నియామకాలు జరపాలని ఈ సందర్భంగా డిజిపి ను కోరారు.ఈ విషయాలన్ని ఓపికతో విన్న బాస్ దీని గురించి తప్పకుండా ప్రభుత్వంతో చర్చించి ఆలోచిస్తామని చెప్పారని రమేష్ బాబు తెలిపారు.

## యూరియా యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా యూరియా సరఫరా

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**





**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18832.34 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోగా, పాత నిల్వలను కలుపుకొని 24903.7 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 6071.13 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం అయినట్లు కలెక్టర్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం లోని నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పని తీరును కలెక్టర్ స్వయంగా రైతుల మొబైల్ పోన్ లో పరిశీలన చేసి యాప్ వల్ల సమకూరే ప్రయోజనాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, యూరియ లభ్యత పై రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని, ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. జిల్లాతో పాటు మీ మండలంలో ఉన్న స్టాక్ వివరాలు కూడా యాప్ లో తెలుస్తాయని తెలిపారు. అదేవిధంగా యూరియా కు ప్రత్యామ్నాయ గా నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు సూచించారు. రైతులను నానో యూరియా కొనాలని డీలర్లు, బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు పంటల అవసరంమేరకు మాత్రమే మోతాదుకు మించకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించే విధంగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, చింతకాని మండల తహసీల్దార్ కిలారి బాబ్జీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 171 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,71,19,836 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ లు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ....రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు.పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక కీలక హామీలను అమలు చేసిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రైతు రుణమాఫీ,రైతు భరోసా,యువతకు ఉపాధి అవకాశాల కల్పన,సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు,స్థానిక కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అలియాబాద్ రైతు వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం వీక్షణ





**శామీర్ పేట, నేటి శుభోదయ :** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి శిల్పకళా వేదిక నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేసిన కార్యక్రమాన్ని అలియాబాద్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్, కౌన్సిలర్ జస్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి బిక్షపతి, కిసాన్ బీ–బ్లాక్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రమేష్‌తో పాటు పలువురు రైతులు, మండల వ్యవసాయ అధికారి రమేశ్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్, ఉద్యాన విస్తరణ అధికారి సాగరిక, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.30ఎస్ ఎమ్ పి టి 4రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ను విక్షిస్తున్న అధికారులు, రైతులు

# వ్యాపారిని హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు నిందితుల అరెస్ట్




**షాద్నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన వ్యాపారి హత్య కేసును పోలీసులు ఛేదించారు. వ్యాపారవేత్త మహ్మద్ హాజీని హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు షాద్‌నగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏసిపి) లక్ష్మీనారాయణ వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సీతారాం తదితరులతో కలిసి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన మహ్మద్ హాజీ (35) ఈ నెల 22న అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బిజినపల్లికి చెందిన పానుగంటి అరవింద్ జీ (36), వీరకారి శివాజీ (35)లను అనుమానితులుగా గుర్తించారు. భూవ్యాపార లావాదేవీలు, ఆర్థిక విభేదాల నేపథ్యంలో ఇద్దరు నిందితులు మహ్మద్ హాజీని కారులో తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని షాద్‌నగర్ సమీపంలోని ట్రూ ల్యాండ్‌మార్క్–9ఈఎక్స్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని ఖాళీ స్థలంలో పూడ్చిపెట్టినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. నిందితుల సూచనల మేరకు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఉపయోగించిన కారు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూన్ 29న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను షాద్ నగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ అభినందించినట్లు ఏసిపి లక్ష్మీనారాయణ తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు..

# టిడిపి కార్యకర్త నాగేశ్వరరావు కు ఏపీ సిఎం చంద్రబాబు ఫోన్

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఇల్లందు నియోజక వర్గం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన బాసాని నాగేశ్వరరావు అనే సీనియర్ టీడీపీ కార్యకర్త ఇటీవల ప్రమాదానికి గురై ఖమ్మం లోని మమత హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. కార్యకర్తకి భరోసా కల్పిస్తూ స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి,ప్రమాద వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. టీడీపీ అధినేత,ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ నేత పొగాకు జైరాం చందర్ పాల్గొన్నారు.

# నడిపల్లి రైతు వేదిక నుండి రైతులతో కలిసి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**నిజామాబాద్, నేటి శుభోదయ :** అన్నదాతకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ సీజన్–2026 కు సంబంధించి నిధుల విడుదల కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్ప కళా వేదిక నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు,ఉన్నతాధికారులతో కలిసి రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులను మంగళవారం లాంఛనంగా విడుదల చేశారు.సుమారు 73.32 లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను తొమ్మిది రోజుల వ్యవధిలోనే జమ చేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం సదస్సులో మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ విధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు వేదికల నుండి రైతులు ఎంతో ఆసక్తితో వీక్షించారు.ఇందులో భాగంగానే డిచ్పల్లి మండలం నడిపల్లి రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు.ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు.రైతు భరోసా నిధులను విడుదల చేసి ఖరీఫ్ పంటల సాగుకు ప్రభుత్వం భరోసా అందించిందని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్,స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - సిఐటియు మండల కన్వీనర్ వశ పొంగు వీరన్న



**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని శనివారం మండల తహసిల్దార్ కు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వసపొంగు వీరన్న మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని సివిస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని సహజ మరణానికి 5 లక్షల రూపాయలకు పెంచాలని పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ అన్ని వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మరియు 55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికుడు నిరాధారణకు గురై జీవనోపాధి భారంగా మారే ప్రమాదం ఉంది అందుకని తక్షణమే ఈ క్లిష్టమైన పరిస్థితిని అర్థం చేసుకొని నెలకు పెన్షన్ రూపంలో 6000 ప్రతినెల చెల్లించాలని 2009 నుండి రెన్యువల్ కానీ 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజలందరికీ ఇండ్లునిర్మించే ఈ పేద కార్మికులకు నిలువ నీడ లేదని వీరందరికీ ప్రభుత్వము ప్రత్యేకంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వము అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారము భవన నిర్మాణ కార్మికులకు సౌకర్యార్థము మోటార్ సైకిల్ ఇవ్వాలని అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులకు 15 రోజుల్లో కొత్త కార్డులు మంజూరు చేసి సెస్సు ద్వారా వచ్చే డబ్బులను వారికే ఖర్చు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యపరిచి పైన పేర్కొన్న సమస్యలు పరిష్కారమా అయ్యేంతవరకు పోరాడుతామని ఈ న్యాయమైన సమస్యల పట్ల ప్రభుత్వము సానుకూలంగా స్పందించి వెంటనే అమలుపరచాలని వారన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక అధ్యక్ష కార్యదర్శులు కోడి లింగయ్య గట్టిగుండ్ల మనసూరు పట్ల అంజయ్య గట్టిగుండ్లఉపేందర్ పెళ్లిమల్లి కృష్ణ ఎల్లి మల్ల శ్రీను ఎస్.కె రంజాన్ ఎస్కే హుస్సేన్ ఎస్ కే నవీషా ఎస్ కే సైదులు వాంకుడోత్ రంజిత్ గట్టిగుండ్ల చినమలసూరు అక్బర్ తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

# ఖమ్మం నగరంలో అనేక చోట్ల అక్రమ కట్టడాల రాజ్యం

## - ఖమ్మం నగర పాలక సంస్థ అధికారుల మౌనమేల ..?

## - రూల్స్ పక్కన పెట్టి రాత్రికి రాత్రే భవనాలు, టౌన్ ప్లానింగ్‌కు కనిపించడంలేదా ?

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో అనేక చోట్ల అక్రమ కట్టడాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. అనుమతులు లేకున్నా నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎవరి అండతో ఈ దందా కొనసాగుతోంది అనే అనుమానం కలగమానదు. నోటీసులు ఇచ్చినట్లు నటన, అక్రమ కట్టడాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఖమ్మం నగరంలో గల మయూరి సెంటర్, బైపాస్ రోడ్డుపై భవిష్యత్తు ట్రాఫిక్ సంక్షోభానికి బీజం వేస్తున్న అక్రమ నిర్మాణాలు. మామూళ్లు వస్తే చాలు, నిబంధనలు గాలికొదిలేస్తున్నారా అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు గా వివరిస్తోంది. బైపాస్‌పై బిల్డింగ్ బూమ్ కొనసాగుతున్న అనిశ్చితి నెలకొంది. రాజకీయ ఒత్తిళ్లకే తలొగ్గారా? చర్యలు తీసుకోని అధికారులపై ప్రశ్నలు వస్తున్నాయి. ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం. కూల్చివేతలు ఎందుకు లేవు అనే అనుమానం వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం నగరంలో బైపాస్‌లో అక్రమ కట్టడాల జాతర కొనసాగుతుంది . ఉన్నతాధికారులు స్పందిస్తారా అనే అనుమానం కలగమానదు. అధికారుల ఆశీస్సులేనా? బైపాస్ రోడ్డు పక్కన యథేచ్ఛ నిర్మాణాలు కొనసాగుస్తునారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. నోటీసులు ఒకవైపు, నిర్మాణాలు మరోవైపు.. ఇదేనా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తీరు పట్ల ప్రజల్లో సహజంగా విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. బైపాస్ రోడ్డు ఆక్రమణల బారిన?, భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించాల్సిందేనా? అని ప్రశ్నిస్తున్నారు. అక్రమ కట్టడాలపై అధికారుల కరుణ ఉండటంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం బైపాస్‌లో బిల్డర్ల దూకుడు, చట్టాలు కాగితాలకే పరిమితమా? అని అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620